JTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం ★★ TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 348 విజయవాడ, జూన్ 21, 1969 శనివారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	పేపెంట్ ద్వారా	పోస్టు ద్వారా
	రు. పై.	రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో బా నెం 334 విజయవాడ-2.

గట్టి ఆయుర్దాయం

నవాబ్‌షా (పాకిస్తాన్), జూన్ 20 — ఇక్కడికి 60 మైళ్ళ దూరంలోగల ఖబ్బర్‌దాన్ అల్మారి అనే గ్రామంలో పర్దారన్ అనే 40 సంవత్సరాల వయస్సుగల స్త్రీ మరణించిన ఆరుగంటల తరువాత తిరిగి ప్రాణంపట్టి బ్రతికిన ఉదంతం తెలియవచ్చింది. కొన్ని రోజులుగా అస్వస్థతగావున్న ఈమె మరణించినట్లు వైద్యులు నిర్ధారణ చేసిన ఆరుగంటలకు శ్మశానవాటికకు తీసుకువెళ్ళేముందు కడసారి స్నానం చేయిస్తుండగా కదలసాగింది. ఆమె "మృతి"కి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న బంధుమిత్రులందరు ఆశ్చర్యానంద సంభ్రమాలతో తిలకిస్తుండగా, ఆమె తనకు మంచినీళ్ళుకావాలని అడిగింది. ఆమె ప్రస్తుతం నీరసంగావున్నా, కులాసాగా వుంది.

తిరిగి ఆహ్వానం రాగా, చెన్నారెడ్డి, లక్ష్మణ్‌ల ఢిల్లీ పయనం

స్వేచ్ఛగా అభిప్రాయ ప్రకటనకు అవకాశమివ్వగలమని అధిష్ఠాన వర్గం హామీ

శ్రీ చొక్కారావు, శ్రీ రామచంద్రారెడ్డి కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నట్టు వార్త

న్యూఢిల్లీ, జూన్ 20 — తెలంగాణా ప్రజాసమితి నాయకులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు తిరిగి ఆహ్వానించారు. తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి తెలియజేయ వచ్చునని శ్రీ నిజలింగప్ప వివరించారు.

శ్రీ నిజలింగప్ప ఆహ్వానంమేరకు డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి సాయంత్రం న్యూఢిల్లీ వెళ్ళారు

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ శ్రీ చెన్నారెడ్డికి నేటి సాయంత్రం దాదాపు వాలుగు గంటలకు టెలిఫోన్ చేశారు.

ఈ టెలిఫోన్ సంభాషణల అనంతరం తాను న్యూఢిల్లీ వెడుతున్నట్టు డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటించారు.

శ్రీ సాదిక్ అలీ మంచి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీకి కూడా టెలిఫోన్‌కాల్ వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు మద్రాసు నుంచి విమానంలో ఢిల్లీ వెళ్ళారు. ఆయన ఇంతకు పూర్వం హైదరాబాద్ నుంచి మద్రాసు వచ్చారు.

తెలంగాణా సమస్యపై చర్చకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ శ్రీ రామచంద్రారెడ్డిని ఆహ్వానించింది. నేటి మధ్యాహ్నం ఢిల్లీ వచ్చారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి తనకు విన్న ఇర్మిగామ్ ఇవ్వారని శ్రీ నిజలింగప్ప నేటి ఉదయం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో వెల్లడించారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో తాను హైదరాబాద్‌లో జరిపిన చర్చల కొనసాగింపుకు కాకపోతే తన ఢిల్లీ యాత్ర ప్రయోజనకరంగా వుండవచ్చని డాక్టర్ ఎం. చెన్నారెడ్డి శ్రీ నిజలింగప్పకు పంపిన ఇర్మిగామ్‌లో వివరించారు.

శ్రీ చెన్నారెడ్డి తన అభిప్రాయాలను స్వేచ్ఛగా వర్కింగ్ కమిటీముందు వుంచవచ్చునని అవగాహనతో తాను తిరిగి ఆహ్వానిస్తున్నానని శ్రీ నిజలింగప్ప కాంగ్రెసు వర్కింగ్‌కమిటీకి తెలియజేశారు.

ఈ సూచనను కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆమోదించింది.

కాంగ్రెసుఅధ్యక్షులు వెంటనే డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి ఇర్మిగామ్ ఇవ్వాలని, ఢిల్లీ వచ్చిన తన వాదన తెలియజేయాలని కోరాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

ప్రతిష్టంభన తొలగింపుకు కృషి

తెలంగాణా సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించాలనే కృతనిశ్చయంతో కాంగ్రెసు వర్కింగ్ కమిటి నేడు తిరిగి డాక్టర్ చెన్నారెడ్డిని ఢిల్లీ రావలసిందిగా ఆహ్వానించిందని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

హైదరాబాద్‌లో తాను కేంద్ర హోం మంత్రితో జరిపిన సంప్రదింపులు కొనసాగింపుకుగాను తాను న్యూఢిల్లీ రాగలనని డాక్టర్ చెన్నారెడ్డి స్పష్టపరచడంతో కాంగ్రెసు కార్యవర్గం తిరిగి ఆయనను ఆహ్వానించాలని నిర్ణయించింది.

శ్రీ నిజలింగప్ప డాక్టర్ చెన్నారెడ్డి ఇర్మిగామ్ విషయం వెల్లడించడంతోనే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులలో పెక్కు మంది ఒక్క పెట్టు "శ్రీ చెన్నారెడ్డి తన అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించవచ్చు" అని అన్నారు.

శ్రీ సాదిక్ అలీ విన్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆహ్వానాన్ని డాక్టర్ రెడ్డికి తెలి జేసినప్పుడు ప్రత్యేక తెలంగాణా సమస్యతోసహా అన్ని అంశాలను పరిశీలించవచ్చుననే వైఖరిని శ్రీ చవాన్ వ్యక్తపరచారని శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.

అయితే కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం, తదనంతర శ్రీ నిజలింగప్ప ప్రకటనలో శ్రీ చవాన్ ధోరణికి పూర్తి విరుద్ధంగావున్నాయని డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ సాదిక్ అలీకి తెలిపారు.

ఇటీ పరిణామాలలో తాను ఢిల్లీ రావాలని వాంఛించిందేలేదని డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు.

అయితే నేటి సమావేశంలో వర్కింగ్ కమిటి ఈ విషయంలో వున్న సందేహాలను తొలగించింది. డాక్టర్ చెన్నారెడ్డి తన అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలియజేయవచ్చునని కాంగ్రెస్ వర్కింగ్ కమిటి నేడు స్పష్టపరిచింది.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు సమస్యతోసహా తన అభిప్రాయాలను స్వేచ్ఛగా డాక్టర్ రెడ్డి కాంగ్రెస్ వర్కింగ్ కమిటికి తెలియచేయవచ్చునని నేడు స్పష్టపరచారు.

శ్రీ కె. చొక్కారావు, శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేటి సాయంత్రం కాంగ్రెసు వర్కింగ్ కమిటి సమావేశంలో పాల్గొనగలరని, తెలంగాణా సమస్యపై తమ అభిప్రాయాలను తెలియజేయగలరని భావిస్తున్నారు.

శ్రీ చొక్కారావు నిన్న రాత్రి ఇక్కడకు వచ్చారు.

శ్రీ చెన్నారెడ్డి తొలి వ్యాఖ్య

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడు తిరిగి తెలంగాణా ప్రజాసమితి నాయకులను ఢిల్లీ రావలసిందిగా ఆహ్వానించారనే వార్తపై ముందుగా డాక్టర్ ఎం. చెన్నారెడ్డి వ్యాఖ్యానిస్తూ తన వైఖరిలో ఎట్టి మార్పు లేదని అన్నారు.

రెండవసారి న్యాయం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆహ్వానించినదని తెలియజేయగా "ఎటి తేడా లేదు" అని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

తన అభిప్రాయాలను స్వేచ్ఛగా పెట్టిందడం విరోధించే సమస్య లేదని కూడ ఆయన స్పష్టపరచారు.

"ముందుగా వచ్చిన ఆహ్వానంమేరకు నేను ఢిల్లీ వెళ్ళి నాఅభిప్రాయాలనుకాంగ్రెసు కార్యవర్గంముందు స్వేచ్ఛగా వుంచడంలో నన్ను ఎవరు విరోధించి వుంచివారుకాదు" అనిహామీ ఆయన అన్నారు.

అసలు సమస్య కాంగ్రెసు అధ్యక్షులు. ప్రధాని మున్నగు కేంద్ర నాయకులు తెలంగాణా ఏర్పాటుచేసే ప్రశ్న లేదనే ప్రకటనలను ఉపసంహరించుకొనడానికి సిద్ధంగా వున్నారా అన్నదేనని ఆయన వివరించారు.

"అట్టి ధైర్యం గైకొని, కేంద్ర నాయకులు నిశ్చితాభిప్రాయంతో లేకుండా ప్రత్యేక తెలంగాణాలోసహా అన్నిఅంశాలను పరిశీలించడానికి సన్నద్ధతించితేతప్ప ఢిల్లీయాత్ర ప్రయోజనకరం కానేరదు" అని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ఐంద్రజాలికుని భంగపాటు

తెలంగాణా సమస్యకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఇప్పటివరకు ఒక పరిష్కారాన్ని కనుగొనలేకపోయింది

బీహారు మిశ్రమ మంత్రివర్గం ఓటమి

అసెంబ్లీలో పశుగణాభివృద్ధి శాఖకు చెందిన బడ్జెట్ పద్దులపై జరిగిన ఓటింగ్‌లో

పాట్నా, జూన్ 20 — శ్రీ హరిహరసింగ్ ముఖ్యమంత్రిగా కాంగ్రెసు ఆధ్వర్యంలో ఏర్పడిన బీహార్ మిశ్రమ ప్రభుత్వం నేడు అసెంబ్లీలో పశుగణాభివృద్ధి శాఖకు సంబంధించిన బడ్జెట్ పద్దులపై జరిగిన ఓటింగ్‌లో ఓటమి పొందింది.

సమరు. రు. 3.89 కోట్ల మేరకువున్న ఈ పద్దులను 164-143 ఓట్లతో సభ త్రోసిపుచ్చింది.

అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 318.

ఓటింగ్ ఫలితాలను ప్రకటించిన వెంటనే స్పీకర్ సభను విరవధికంగా వాయిదా వేశారు.

శోషిత్‌దళ్‌కు చెందిన ఆరుగురు సభ్యులు ఓటింగ్‌కు ముందుగా పార్టీని మార్చడంతో మంత్రివర్గం పరాజయం పొందినది.

మంత్రి జగదేవ్ ప్రసాద్ నాయకత్వంలో ఈ ఆరుగురు సభ్యులు అధికారపక్షంనుంచి విడిపోయారు.

ఆరిందియా, జార్ఖండ్‌పార్టీ, హల్ జార్ఖండ్‌పార్టీల సభ్యులు, మరికొంత మంది ప్రతిపక్షంతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేశారు.

రాష్ట్రపతి ఎన్నిక

ఆగస్టు 16వ తేదీన జరగగలదట

న్యూఢిల్లీ జూన్ 20 — రాష్ట్రపతి పదవికి వచ్చే ఆగస్టు 16వ తేదీన ఎన్నిక జరగగలదని ఎలెక్షన్ కమిషన్ నిర్ణయించింది.

రాష్ట్రపతి ఎన్నిక గురించి నోటిఫికేషన్ వచ్చేనెల 14వ తేదీన జారీచేస్తారు.

నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి తేదీ జూలై 24, నామినేషన్ల పరిశీలన జూలై 28. నామినేషన్ల ఉపసంహరణకు గడువు జూలై 28 వ తేదీ.

జంటనగరాలలో 900 మంది సత్యాగ్రహం

సెక్రటేరియెట్ ముందు శ్రీ కె.ఆర్.అమోస్‌తో సహా 200 మందికి పైగా ఎన్.జి.ఓ. ల అరెస్టు

రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాలని కోరుతూ వివిధ ప్రాంతాలలో నిషేధాజ్ఞల ఉల్లంఘన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 20 — బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని, రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని కోరుతూ జంటనగరాలలో వివిధ ప్రాంతాలలో తెలంగాణా ప్రజాసమితి, ఎన్.జి.ఓ.లు, కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యాన సత్యాగ్రహాలు, పికెటింగ్‌లు జరిగాయి.

జంటనగరాలలో నేడు 670 మంది తెలంగాణా ప్రజాసమితి సత్యాగ్రహులు, శ్రీ కె. ఆర్. ఆమోస్‌తోసహా 200 మంది ఎన్.జి.ఓ.లు, 14 మంది కమ్యూనిస్టులు అరెస్టు అయినారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో సంప్రదాయాన్ని ప్రవర్తించే నిమిత్తం సెక్రటేరియట్‌కు ఊరేగింపు జరపడానికి తెలంగాణా ఎన్.జి.ఓలు చేసిన ప్రయత్నాన్ని పోలీసు కమిషనర్ నిమ్మ చేశారు. ఊరేగింపు జరపడానికి పోలీసు కమిషనర్ అనుమతి ఇవ్వలేదు.

మొఘాండాహి మార్కెట్టు వద్దగల తెలంగాణా ఎన్.జి.ఓ.ల కేంద్ర కార్యాలయం ముందు పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు చేశారు.

ఇవాళ తెలవారుఝామునుంచి అక్కడ పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

ఎన్.జి.ఓ.లపై పోలీసుల లాఠీ చార్జీ

ఇవాళ ఉదయం పదిగంటలకు గాంధీ భవన్ ముందు శాంతియుతంగా గుమిగూడిన ఎన్.జి.ఓ.లపై పోలీసులు లాఠీ ఛార్జి జరిపినట్లు ఎన్.జి.ఓ. లు ఆరోపించారు. అయితే గాంధీ భవనం నుంచి ఊరేగింపు జరపడానికి యత్నించిన ఎన్.జి.ఓ.లను చెదరగొట్టినట్లు పోలీసులు చెప్పారు.

కమ్యూనిస్టుల సత్యాగ్రహం

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని, రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని కోరుతూ, సెక్రటేరియట్ ముందు శ్రీ సీహెచ్. రాజేశ్వరరావు నాయకత్వాన కమ్యూనిస్టులు సత్యాగ్రహంచేసి అరెస్టు అయినారు.

20 మంది మహిళల అరెస్టు

అబిడ్స్ సర్కిల్‌వద్ద వరంగల్లుకాలేజీలో ఇంగ్లీషు లెక్చరర్ అధిపతి భార్య శ్రీమతి ఎన్. ఎస్. బారైస్వామి నాయకత్వాన 20 మంది మహిళలు సత్యాగ్రహం చేశారు.

అరెస్టైన అక్కడ మరి మూడు ఇట్టి దాగా సత్యాగ్రహం జరిపారు.

బర్కిలార్ వద్ద మహిళా సత్యాగ్రహాలను శ్రీమతి శశిస్థారెడ్డి నాయకత్వం వహించారు.

ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి సత్యాగ్రహం జరుగుతున్న ప్రదేశాలకు వచ్చి, సత్యాగ్రహులకు పూలమాలలు వేశారు.

అన్నిచోట సత్యాగ్రహం శాంతియుతంగా, ఎట్టి సంఘటన జరగకుండా ముగిసినది.

కాగా తెలంగాణా వివాదాలు చేస్తున్న వందలాది సత్యాగ్రహులను లారీలలో పోలీసు కంట్రోలరూమ్‌కు తీసుకొని వచ్చారు.

ఇవాళ సత్యాగ్రహంలో ఉపాధ్యాయుల కుటుంబాలు కూడా పాల్గొన్నాయి.

డాక్టర్ చెన్నారెడ్డితో పార్వర్డ్‌బ్లాక్ ప్రతినిధివర్గం భేటీ

హైదరాబాద్, జూన్ 20 — అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ ప్రతినిధివర్గ సభ్యులు శ్రీ చిత్తాబసు, శ్రీ భక్తభూషణ్ మండల్ విన్న ఇక్కడ తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ డాక్టర్ చెన్నారెడ్డిని, ఇతర సమితి నాయకులను కలుసుకున్నారు.

ప్రత్యేక తెలంగాణా ఆందోళనోద్యమం పరిశీలించడానికి ఆ ప్రతినిధివర్గం మొన్న ఇక్కడకు వచ్చింది.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలన్నకోర్కెను విదర్భతోగాని లేక సౌరాష్ట్రం ఏర్పాటుచేయాలన్న కోర్కెతోగాని పోల్చవద్దని శ్రీ చెన్నారెడ్డి ఆ ప్రతినిధివర్గానికి తెలియజేశారు.

వల్లిమలెంగార్ యునైటెడ్ ఫ్రంట్ వచ్చే బుధవారంనాడు సమావేశమై, ఘెరావోలవల్ల తన విధానాన్ని ఎటిలించ మన్నట్లు కలకత్తా వార్త



1969 జూన్ 21 శనివారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర ఆషాఢ శుద్ధ షష్ఠి
షష్ఠి: పా॥ 5–54 మూ: ఉ॥ 7–45
వర్జ్యం: పా॥ 4–25 నుంచి 6–09 వరకు

1969 జూన్ 22 ఆదివారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర ఆషాఢ శుద్ధ సప్తమి
సప్తమి పా॥ 6–08 పుబ్బ ఉ॥ 9.42
వర్జ్యం: పా॥ 5–18 నుంచి 7–00 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

గృహ నిర్మాణ పథకాలు

గృహ సౌకర్యాల కొరత అన్ని దేశాలలోను వున్న సమస్యే కాని, మన దేశంలో ఇది మరీ విపరీత పరిమాణాలలో కనిపిస్తున్నది. జనాభా తక్కువగా వుండి, ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలలో కంటె, జనాభా అధికంగా వుండి, ఆ జనాభా కూడా వేగంగా పెరుగుతూ, ఆర్థికంగా వెనుకబడిన ఇండియా వంటి దేశాలలో నివాస సౌకర్యాల లోపం ఎన్నటికైనా ప్రమాదకరం కాగలదు.

స్వరాజ్యానికి పరమార్థం ఏమిటి? కడుపు నిండా తిండి, నంటినిండా వస్త్రం, నివసించడానికి ఇల్లు—ఇవి మానవుల ప్రాథమికావసరాలు. వీటిని ప్రతి పౌరునికి సమకూర్చ గలిగితేనే స్వరాజ్యానికి సార్థక్యం. లేనప్పుడు స్వరాజ్యం సిద్ధించడానికి, సిద్ధించకపోవడానికి భేదమే లేదు.

మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఇరవై రెండు సంవత్సరాలైంది. అయినా, పైన పేర్కొన్న మూడు ప్రాథమికావసరాల విషయంలో మనమింకా ఎంతో వెనుకబడి వున్నాము. నానాటికీ పెరిగిపోతున్న జనాభాకు పూర్తిగా అన్న వస్త్రాలను, నిలవనీడను సమకూర్చగలిగిన స్థాయికి మనమింకా చేరుకోలేదు. ఇందువల్ల మనం సాధించుకున్న స్వరాజ్యానికి సార్థక్యం చేకూరనేలేదు.

ప్రస్తుతం బెంగుళూరులో జరుగుతున్న రాష్ట్రాల గృహ నిర్మాణ శాఖల మంత్రులు గృహ సౌకర్య కల్పన సమస్యను గురించి చర్చిస్తున్నారు. ఈ సమస్య విషయమై కడచిన మూడు ప్రణాళికల కాలంలోను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బొత్తిగా ఏమీ చేయలేదని చెప్పలేముగాని, ఇప్పుడు దీనివల్ల మొదట వున్నంత శ్రద్ధకూడా కనబడడంలేదని చెప్పాలి.

రాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాలనా సంబంధమైన వ్యయం ఏటేటా పెరిగిపోతూవుండడంతో, ఇంకా మిగిలిన అభివృద్ధి పథకాలకు నిధులు కొరతకావడంతో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను వాయిదావేసి, వాటికి కేటాయించిన ధనాన్ని ఇతరత్రా మళ్లించడం జరుగుతున్నది. ఈ విధంగా దెబ్బతిన్న కార్యక్రమాలలో గృహ నిర్మాణ పథకాలు కూడా వున్నాయి.

గృహ సౌకర్యాల కల్పన కేవలం ఇళ్లు లేని వ్యక్తుల స్వీయ సమస్య మాత్రమే కాదు. ఇది ఈనాడు ప్రభుత్వాలు, ప్రయివేట్ వ్యాపార, పారిశ్రామిక సంస్థలు అన్నీ సమష్టిగా ఎదుర్కొన వలసిన సాంఘిక సమస్య. జీవనోపాధి కోసం పజలు పల్లెలనుంచి పట్టణాలకు ఎగబడుతున్నారు పట్టణాల జనాభా కూడా విపరీతంగా పెరిగిపోతున్నది. ఇందువల్ల ఒకప్పుడు పారిశుద్ధ్యం మొదలైన విషయాలలో సంతృప్తికరంగా వున్న పట్టణాలు కూడా క్రమేపీ మురికి కూపాలుగా తయారౌతున్నాయి. పట్టణాలు ఒక వీలు చాలు లేకుండా అడ్డదిడ్డాలుగా పెరిగిపోతూ ఎన్నో సమస్యలను తెచ్చిపెడుతున్నాయి మురికి పేటలను ఒక వంక తొలగిస్తుంటే మరొక వైపునుంచి అవి పెరుగుతూ వస్తున్నాయి అందువల్ల ఈ సమస్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం అశ్రద్ధ చేయడానికి వీలులేనిదిగా పరిణమించింది.

పట్టణాలలోగాని, పల్లెలలోగాని సొంత ఇంటిని సంతరించుకొనాలని కోరుకోని పౌరుడెవ్వడు వుండడు. ఈ కోర్కెను సఫలం చేసుకొనడంలో ప్రభుత్వాలు వీలైనన్ని విధాలుగా తోడ్పడడమే జరగాలి. ఇందులో బ్యాంకులు, సహకార పరపతి సంస్థలు, జీవితబీమా సంస్థ, ప్రయివేట్ వ్యాపార సంస్థలు మున్నగు వివిధ సంస్థల సహాయాన్ని పొందాలి. వ్యక్తులకు తక్కువవడ్డీకి, దీర్ఘకాలిక ఋణాలివ్వడం ద్వారా గృహ నిర్మాణాన్ని ప్రోత్సహించవచ్చు. సహకార సంస్థలకు ఋణాలివ్వడంద్వారా, ప్రయివేట్ వ్యాపారస్థులను తమ కార్మికులకు గృహ సౌకర్యాలను కల్పించాలని నిర్బంధం చేయడంద్వారా, స్వయంగా కాలనీలను నిర్మించి అద్దె కొనుగోలు పద్ధతిపై విక్రయించడంద్వారా, మరెన్నో విధాలుగా ఈ సమస్యా పరిష్కారానికి యత్నించవచ్చు. ఈ పద్ధతులలో కొంత కృషి జరిగిందిగాని సమస్య ఎక్కడి దక్కడే మిగిలిపోవడం, ఈలోగా ప్రణాళికా నిధుల కొరత పేరుతో అనేక కార్యక్రమాలను అశ్రద్ధ చేయడం జరిగింది.

కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కె. కె. షా 200 కోట్ల రూపాయలతో ఒక రివాల్వింగ్ నిధిని ఏర్పాటు చేయడం మంచిదని సూచిస్తున్నారు ఈ ప్రతిపాదన హర్షించదగిందే. ఈ పెట్టుబడితో కనీసం పెద్ద నగరాలలోను, పట్టణాలలోను గృహ నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించి, వాయిదాల పద్ధతిపై విక్రయిస్తే సమస్య కొంతవరకు తీరుతుంది. ఈ పెట్టుబడిపై వచ్చిన లాభాలను తిరిగి దానికే చేరుస్తూ పోతే నిధి క్రమంగా పెరుగుతుంది. ఈ ప్రతిపాదనను బెంగుళూరు సమావేశం స్థూలంగా ఆమోదించింది. ఏమైనా, ప్రస్తుతం వేర్వేరు ఉప సంఘాలుగా విడిపోయి ఈ సమస్యలోని వివిధాంశాలను చర్చిస్తున్న రాష్ట్రాల మంత్రులు చేయనున్న సూచనలు ఆచరణ యోగ్యం కావడమే కాక, ఆచరణలోకికూడా రాగలవని, సమస్య తీవ్రతను తగ్గించగలవని దేశం ఆశిస్తున్నది.

వియత్నాం నుంచి సేనల ఉపసంహరణ సమస్య

ఆగస్టులో తిరిగి నిర్ణయం గైకొననున్నట్టు ప్రెసిడెంట్ నిక్సన్ ప్రకటన

1970 ఆఖరునాటికి రెండు లక్షల అమెరికన్ సైనికులను ఉపసంహరించుకునే అవకాశం కలదట

వాషింగన్, జూన్ 20—

వియత్నాం నుంచి మరిన్ని సేనలను ఉపసంహరించుకొనే విషయమై వచ్చే ఆగస్టులో నిర్ణయం గైకొనగలమని అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న ఇక్కడ చెప్పారు.

1970 సంవత్సరాంతానికి అమెరికా కనీసం రెండు లక్షల మంది సైనికులను స్వదేశానికి తిరిగి తీసుకొని రావచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ఆగస్టు నెలాఖరుకు 25 వేలమంది సైనికులను వియత్నాంనుంచి ఉపసంహరించుకొనగలమని ఇటీవల ప్రకటించిన ప్రెసిడెంట్ నిక్సన్ సేనల ఉపసంహరణ విషయమై ఆగస్టులో మరొక నిర్ణయం జరగగలదని తెలియజేశారు.

వియత్నాంలో ప్రస్తుతంవున్న 5,38,500 మంది అమెరికన్ సైనికులలో రెండు లక్షల మంది 200 వేలమంది వరకు ఉత్తర వియత్నాం సైనికులతోను, వియత్కాంగ్ గెరిల్లాలతోను పోరాడుతున్నారు.

సేనల ఉపసంహరణ విషయమై అమెరికా మాజీ రక్షణ మంత్రి క్లార్క్ క్లిఫర్డు సూచించిన దానికంటె 1970 నాటికి ఎక్కువ మందిని ఉపసంహరించుకొనడం జరుగుతుందని నిక్సన్ చెప్పారు.

విదేశాంగ శాఖకు చెందిన త్రైమాసపత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ ఈ ఏడాది లక్ష మంది సైనికులను ఉపసంహరించుకొనగలమని పేర్కొన్నారు.

అమెరికా సేనల ఉపసంహరణ పారిస్ శాంతి చర్చలలో పురోభివృద్ధి. తదితర పరిణామాలపై ఆధారపడి వుంటుందని నిక్సన్ స్పష్టం చేశారు.

పారిస్ శాంతి చర్చలు

పారిస్ శాంతి చర్చలలో రానున్న రెండు మూడు మాసాలలోను గణనీయమైన పురోభివృద్ధి సాధ్యమగలదని తాము ఆశిస్తున్నట్టు ప్రెసిడెంట్ నిక్సన్ చెప్పారు. పారిస్ సమావేశం పరిణమించడం తాను విరామతో లేనని ఆయన అన్నారు.

హానోయికి విజ్ఞప్తి

దక్షిణ వియత్నాంనుంచి విదేశ సేనల ఉపసంహరణకు అంతర్జాతీయ పర్యవేక్షణ క్రింద యుద్ధ విరమణ అమలు జరపాలని తాము గత నెల 14 వ తేదీన చేసిన సూచనను ఆమోదించవలసిందిగా ఉత్తర వియత్నామ్, వియత్కాంగ్ గెరిల్లాలకు ప్రెసిడెంట్ నిక్సన్ విజ్ఞప్తిచేశారు.

విప్లవ ప్రభుత్వం

జూన్ 10 వ తేదీన వియత్కాంగ్‌వారు చేసిన సంప్రదింపుల ప్రకటించిన తాత్కాలిక ప్రభుత్వం తప్పుబట్టదగినదేమీ కాదని ఆయన చెప్పారు.

వారికి ప్రధానమైన సరిహద్దే లేదని, రాయబారులు ఎక్కడ, ఎవరికి తమ వియత్నామ్ ప్రజల సమర్పించాలని ఆయన ప్రశ్నించారు.

సంప్రతింపులకు ముందు ప్రెసిడెంట్ థియూ, ప్రభుత్వాన్ని రద్దుచేయాలన్న కమ్యూనిస్టుల కోర్కెను అమెరికా ఆమోదించలేదని నిక్సన్ స్పష్టంచేశారు.

పారిస్ చర్చలలో పరస్పరారోపణలు

పారిస్, జూన్ 20—వియత్నాం శాంతి చర్చలు 22 వ సమావేశంలో నిన్న అమెరికా, హానోయ్, జాతీయ విముక్తి సంఘటన ప్రతినిధులు పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు.

పారిస్ శాంతిచర్చలలో అమెరికా ప్రతినిధివర్గం ఉపన్యాసకుడు లారెన్స్‌వాల్స్ ప్రసంగిస్తూ ప్రధానసమస్యంపై కమ్యూనిస్టులు పైఖరిలో ఎట్టిమార్పులేదని, విషమైన సంప్రతింపులు ప్రారంభించడానికి ముందు చరతులు విధిస్తు మొండివైఖరిని అవలంబిస్తున్నారని. అని చర్చలలో పురోగతికి అవరోధంగావున్నదని విమర్శించాడు.

"వియత్నాంలో తమ లక్ష్యాన్ని సంస్థితింపుల ద్వారా కాకుండా బలప్రయోగం దౌర్జన్య చర్యలద్వారా సాధించుకోవాలని మీడు ఇప్పటికీ వాంఛిస్తున్నట్టు కానవస్తున్నది"అని ఆయన విమర్శించారు.

సింగపూర్, మలేసియాలకు వైమానిక రక్షణ పథకం

ఐదుదేశాల మంత్రుల సమావేశంలో చర్చ

కాన్‌బెర్రా, జూన్ 20—

బ్రిటిష్ రక్షణ దళాలు 1971లో ఉపసంహరించిన తరువాత సింగపూర్-మలేసియా ప్రాంతంలో సమష్టి వైమానిక రక్షణ పథకం అమలు జరిపే అవకాశాలను గురించి అయిదు రాజ్యాల సంప్రతింపులలో నిన్న ప్రస్తావనకు వచ్చింది.

బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మలేసియా, సింగపూర్ మంత్రుల స్థాయి సమావేశంలో సింగపూర్, మలేసియా ప్రాంతం వైమానిక రక్షణ పథకం విషయంలో కొంత పురోభివృద్ధి కానవచ్చినప్పటికీ సింగపూర్, కౌలాలంపూర్ మధ్య రాజకీయ సంబంధాలు మెరుగుపడడంపై కొత్త రక్షణ ఏర్పాటు భవిష్యత్తు ఆధారపడి వుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ విషయంలో బ్రిటన్, ఆస్ట్రేలియాలు, సింగపూర్, మలేసియా ప్రతినిధులను తీవ్రంగా హెచ్చరించాయి. సింగపూర్, మలేసియా దేశాల రక్షణ విషయంలో కలసి మెలసి వ్యవహరించకపోతే కామన్‌వెల్త్ దేశాల సహాయ సహకారాలు లభించడం కష్టమని ఆ రెండుదేశాలు హెచ్చరించాయి.

నౌక, వైమానిక, పదాతిదళాలు రూపొందించిన మూడు రక్షణ విధేయకలను నిన్నటి సమావేశంలో పరిశీలించడం జరిగింది.

వచ్చే సంవత్సరం మధ్యభాగంలో ఐదు దేశాల సంయుక్త రక్షణ దళాల విన్యాసాల నిర్వహణ విషయంలో మాసాయిదా ప్రతిపాదనను నిన్నటి సమావేశంలో ఆమోదించారు. నౌక సిబ్బంది శిక్షణకు సింగపూర్, మలేసియా దేశాలు సమ్మతించాయి.

వచ్చే సంవత్సరం మంత్రుల స్థాయి సమావేశాన్ని తిరిగి జరపాలనే ప్రతిపాదనను కూడా సమ్మతించారు.

ఆసియన్ పార్లమెంటేరియన్స్ సమావేశం

మనిలాలో జరిగిన ఆసియన్ పార్లమెంటేరియన్స్ యూనియన్ సమావేశంలో నిన్న ఫిలిప్పైన్స్ పార్లమెంటుకు చెందిన ఇద్దరు ప్రముఖ నాయకులు వచ్చిన దేశాలు అనేక సంవత్సరాలుగా ఆసియన్ దేశాలను దోచుకుంటున్నాయని ఆరోపించారు.

ఆసియా ఖండంలోని వనరులను ఆసియన్ దేశాలు మాత్రమే వినియోగించుకొనాలని ఫిలిప్పైన్స్ స్పీకరు అన్నాడు.

కిర్లోస్కర్ స్మారక తపాలా బిళ్ళ

మహారాష్ట్ర గవర్నర్‌చే విడుదల

పూనా, జూన్ 20— ప్రముఖ పారిశ్రామికవేత్త కీ॥శే॥ శ్రీ లక్ష్మణరావు కిర్లోస్కర్ స్మారక చిహ్నంగావేసిన తంతి తపాలాబిళ్ళను మహారాష్ట్ర గవర్నరుడాక్టర్ పి. వి. చెరియన్ నేడు విడుదల చేశారు.

ఆయన 1905 సంవత్సరంలో వ్యవసాయంలో కొయ్య నాగలి బదులుగా ఇనప నాగలి ప్రవేశపెట్టి భారతీయ వ్యవసాయంలో విప్లవం తీసుకొన్నారు.

అద్దె కొనుగోలు పద్ధతిపై విక్రయించడంద్వారా, మరెన్నో విధాలుగా ఈ సమస్యా పరిష్కారానికి యత్నించవచ్చు. ఈ పద్ధతులలో కొంత కృషి జరిగిందిగాని సమస్య ఎక్కడి దక్కడే మిగిలిపోవడం, ఈలోగా ప్రణాళికా నిధుల కొరత పేరుతో అనేక కార్యక్రమాలను అశ్రద్ధ చేయడం జరిగింది.

కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కె. కె. షా 200 కోట్ల రూపాయలతో ఒక రివాల్వింగ్ నిధిని ఏర్పాటు చేయడం మంచిదని సూచిస్తున్నారు ఈ ప్రతిపాదన హర్షించదగిందే. ఈ పెట్టుబడితో కనీసం పెద్ద నగరాలలోను, పట్టణాలలోను గృహ నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించి, వాయిదాల పద్ధతిపై విక్రయిస్తే సమస్య కొంతవరకు తీరుతుంది. ఈ పెట్టుబడిపై వచ్చిన లాభాలను తిరిగి దానికే చేరుస్తూ పోతే నిధి క్రమంగా పెరుగుతుంది. ఈ ప్రతిపాదనను బెంగుళూరు సమావేశం స్థూలంగా ఆమోదించింది. ఏమైనా, ప్రస్తుతం వేర్వేరు ఉప సంఘాలుగా విడిపోయి ఈ సమస్యలోని వివిధాంశాలను చర్చిస్తున్న రాష్ట్రాల మంత్రులు చేయనున్న సూచనలు ఆచరణ యోగ్యం కావడమే కాక, ఆచరణలోకికూడా రాగలవని, సమస్య తీవ్రతను తగ్గించగలవని దేశం ఆశిస్తున్నది.

పశ్చిమ ఆసియా సమస్య

నెల రోజులలో ఇజ్రాయెల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్‌తో ప్రెసిడెంట్ నిక్సన్ చర్చలు

వాషింగ్టన్, జూన్ 20—

పశ్చిమ ఆసియా సమస్యను గురించి నెల రోజులలో ఇజ్రాయెల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్‌తో తాను చర్చలు జరపనున్నట్టు ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న రాత్రి ప్రకటించారు.

పశ్చిమ ఆసియాలో 1967 జూన్‌లో యుద్ధ విరమణ జరిగినప్పటినుంచి అక్కడ పరిస్థితి మెరుగుపడలేదని ఆయన అన్నాడు.

పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తత తగ్గించడానికి తాను యత్నించదలచినని, నెల రోజులలో ఇజ్రాయెల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్‌తో చర్చలు జరపగలనని ఆయన అన్నాడు.

డాక్టర్ మహమ్మద్ ఫాజీతో భారత రాయబారి చర్చలు

కయిరో, జూన్ 20—పశ్చిమ ఆసియా సమస్యను గురించి అరబ్ రిపబ్లిక్ వాయుకులతో సోవియెట్ విదేశాంగమంత్రి అంద్రీ గ్రోమికో సుదీర్ఘమైన చర్చలు జరిపిన తర్వాత పరిణామాలను గురించి ప్రెసిడెంట్ నాసర్‌కు విదేశాంగ వ్యవహారాలలో ప్రత్యేక సలహాదారు డాక్టర్ మహమ్మద్ ఫాజీతో అరబ్ రిపబ్లిక్‌లోని భారత రాయబారి శ్రీ అపాసింగ్ చర్చలు జరిపారు.

ఈ సమస్య పరిష్కారానికి అమెరికా చేసిన కూటా ప్రతిపాదనలను, సోవియెట్ సమాధానాన్ని గురించి కూడా వారు చర్చించారు.

పశ్చిమ ఆసియా సమస్యను గురించి వాళ్లు అగ్రరాజ్యాలు జరుపుతున్న చర్చల పరిణామాలవల్ల తమకు ఎట్టి ఆశలేదని ఈజిప్టు విదేశాంగ శాఖ ఉద్యోగులు నిన్న చెప్పారు.

తూర్పు జెరూసలెం, గోలాన్ ప్రాంతాలలో ఇజ్రాయెల్ ఆక్రమణను అరబ్‌లు ఆమోదించాలని అమెరికా చేసిన ప్రతిపాదనలను ఈ సందర్భంలో వారు ప్రస్తావిస్తున్నారు.

వారం రోజుల క్రితం అమెరికా ప్రతిపాదనలకు సోవియెట్ విదేశాంగ మంత్రి ఆంద్రీ గ్రోమికోమాటాడిందగా, దాన్ని ఈజిప్టు అధికారులు త్రోసిపుచ్చినట్టు తెలుస్తున్నది.

పశ్చిమ ఆసియా సమస్యనుగురించి అమెరికాతో చర్చలు జరపడం అనవసరమని అరబ్ దేశాలు భావించినప్పటికీ అట్టి చర్చలను నిలిపివేయడానికి సోవియెట్‌యూనియన్ తన సంసిద్ధతను తెలియజేసినట్టు అల్ అహ్రాం పత్రిక సంపాదకుడు మహమ్మద్ హసానైన్‌హేకల్ చెప్పారు.

సూయెజ్ కాల్వవద్ద తిరిగి కాల్పులు

సూయెజ్ కాల్వ మీదుగా ఈ జిప్టు, ఇజ్రాయెల్ సైనికులు నిన్నరాత్రి తిరిగి పరస్పరం కాల్పులు జరుపుకొన్నట్టు అరబ్‌రిపబ్లిక్ ప్రతినిధి ప్రకటించాడు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం

సోషలిస్టు నాయకులు శ్రీ టి. కె. ఆర్. శర్మ విమర్శ

హైదరాబాద్, జూన్ 20— ప్రత్యేక తెలంగాణా ఉద్యమం అవిచ్ఛిన్నానికి పాల్పడిన కాంగ్రెస్‌వాదుల మధ్య అధికారంకోసం జరుగుతున్న పోరాటం మినహా మరేమీ కాదని రాయలసీమ మహావేదిక ఉపాధ్యక్షులు పోతిరెడ్డి వాయికుడు శ్రీ టి. కె. ఆర్ శర్మ వ్యాఖ్యానించారు.

అవిచ్ఛిన్నవాదులు, మరింత అవిచ్ఛిన్నవాదులైన కాంగ్రెస్ వాదుల మధ్య జరుగుతున్న పోరాటంవలన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంవున్న రెండు దశాబ్దాల కాలంలోను ఒక పథకం ప్రకారం దోపిడీ కొనసాగించిన విషయం, వెనుకబడిన ప్రజలను నిర్లక్ష్యం చేసిన వాస్తవ సమస్య మరుగున పడిపోయిందని శ్రీ శర్మ తెలియజేశారు.

ప్రధాన సమస్యలను ప్రక్కదారులను పట్టించడానికి ప్రయత్నిస్తున్న ఆ దోపిడీ దారుల వలలో పడవలదని ఆయన తెలంగాణా ప్రజలను హెచ్చరించారు. రాయలసీమ, శ్రీకాకుళం, విశాఖపట్టణంప్రాంతాలలోని వెనుకబడిన ప్రజలు బహిర్గతమై "ఈ దోపిడీ దారులను అధికారం నుంచి" దింపడానికి ప్రయత్నించాలి గాని, స్వార్థపరులు కల్పించిన చీలికలు ధోరణులకు గురైచీలి కూడదని ఆయన చెప్పారు.

కార్యవర్గంలో మంత్రుల స్థానాలు

50 శాతం మించి వుండకూడదని కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 20—

కార్యవర్గంలోని 21 మంది సభ్యులలోను మంత్రులు యాభై శాతం మించి వుండకూడదని సంస్థ విషయాల ఉపసంఘం చేసిన సిఫారసును కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఆమోదించింది.

ఇప్పటివరకు కార్యవర్గంలో మంత్రుల సంఖ్యకు పరిమితిలంటూ లేదు.

ప్రభుత్వం ఏవి విధానాన్ని కార్యవర్గానికి వివరించవలసిందిగా పార్టీ కమిటీ చేసిన విధానాన్వయమైన సిఫారసును కార్యవర్గం త్రోసిపుచ్చింది. ఇందుమూలంగా పార్లమెంటు హక్కుల సమస్య తలెత్తవచ్చునని సభ్యులు భావించారు. ఈ సిఫారసును తొలగించవలసి శ్రీ పాటిల్ స్వయంగా కోరారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి శర్మ తెలియజేశారు.

ఎ. ఐ. సి. సి. సమావేశం జరపాలని పి. ఐ. సి. సి. సభ్యులలో 20 శాతం సభ్యులు కోరాలని చేసిన సూచనను కార్యవర్గం ఆమోదించింది. ప్రస్తుతం ఎ. ఐ. సి. సి. సమావేశం జరపాలని కనీసం యాభై మంది సంతకాలు చేయవలసివుంది.

పాటిల్ కమిటీ సిఫారసులన్నీ బెంగుళూరులో జరిగే కాంగ్రెస్ మహాసభల చర్చకు వస్తాయి.

కార్యకర్తగా వుండాలనుకున్న ప్రతి కాంగ్రెస్ వాది 25 మంది ప్రాథమిక సభ్యులను చేర్చించాలి. ప్రతి రెండు సంవత్సరాలకు 25 రూపాయలు రుసుము చెల్లించాలి. ఈ సిఫారసును కూడా కార్యవర్గం ఆమోదించింది

ఏ.ఐ.సి.సి సభ్యులు, ఎడిక్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇకమంచి. వారు సభ్యులైన మూడు నెలల లోపల వరుసగా అయిదు వందలు. రెండు వందల రూపాయలు విధి వసూలు చేయాలి. లేకపోయినట్లయితే, వారి సభ్యత్వం రద్దయిపోతుంది. విదూర సేకరణ విషయం గురించి కార్యవర్గం ఈ నిర్ణయం చేసింది.

విశాఖ ఔటర్ హార్బర్ నిర్మాణ వ్యయం

34-89 కోట్లు వుంటుందని ప్రాజెక్టు నివేదికలో వెల్లడి

బొంబాయి, జూన్ 20— విశాఖపట్టణం ఔటర్ హార్బర్ నిర్మాణానికి 34–89 కోట్లు వ్యయం కాగలదని కేంద్రప్రభుత్వానికి సమర్పించబడిన ప్రాజెక్టు నివేదికవల్ల తెలుస్తున్నది. ఈ మొత్తం 8.24 కోట్లు విదేశ మారకద్రవ్యం వుండాలి.

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు ఏర్పాటు చేసిన ఇంజినీర్స్ తాము సిద్ధంచేసిన ప్రాజెక్టు నివేదికను జూన్ నాలుగవ తేదీ కేంద్రప్రభుత్వానికి సమర్పించినట్టు షిప్పింగ్ శాఖ డైరెక్టర్ కార్యాలయంద్వారా తెలుస్తున్నది.

అస్సాం సాహిత్యవేత్త శ్రీ బి. పి. రవా మృతి

గౌహతి, జూన్ 20— ప్రఖ్యాత అస్సాం సాహిత్యవేత్త శ్రీ బిష్ణు ప్రసాద్ రవా నేటి తెల్లవారుజామున లేక్‌షోర్ నర్సింగ్ హోమ్‌లో తన్సర్ వల్ల మరణించారు. ఈయన వయస్సు 63 సంవత్సరాలు.

వరంగల్లు జిల్లాలో నక్సలైట్ చర్యలు

రెండు గ్రామాలపై దాడి. 16 వందల విలువగల ఆస్తి లూటీ

హైదరాబాద్, జూన్ 20— వరంగల్లు జిల్లాలోని మహబూబాబాద్ ప్రాంతంలో నిగడ్డి గూడెం గ్రామంలో శ్రీ రామచంద్రారెడ్డి ఇంటిపై పదహేను మంది నక్సలైట్స్ మోస్తున్న అర్ధరాత్రి తుపాకులతో దాడిచేసి 400 రూపాయల విలువచేసే ధనం, వస్త్రాలు దోచుకుపోయినట్టు నిన్న ఇక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

జూన్ 13 వ తేదీ అర్ధరాత్రి ముప్పయి మంది నక్సలైట్స్ తుపాకులతోను, కత్తులతోను మహబూబాబాద్ ప్రాంతంలోని అనంతారం గ్రామంలో మూడు ఇళ్ళపై దాడిచేసి పన్నెండు వందల రూపాయల విలువజేసే ఆభరణాలు, ధనం దోచుకుపోయినట్టు కూడా ఆ సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

గాంధి శతజయంతి సందర్భంలో జూన్ 28 నుంచి జులై రెండవ తేదీవరకు కాకినాడలో జరగవలసిన కాలేజి విద్యార్థుల దక్షిణ ప్రాంతం శిబిరం వెనుకటి కారణంగా సెప్టెంబర్ వరకు వాయిదా పడినట్టు మద్రాసు వార్త.

తెలంగాణాలో పోలీసుకాల్పులు

న్యాయ విచారణ జరిపించాలని జనసంఘం నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 20 — తెలంగాణాలో ఇటీవలజరిగిన అల్లర్లసందర్భంలో పోలీసులు జరిపిన కాల్పులగురించి న్యాయ విచారణ జరిపించాలని శాసన మండలిలోని జనసంఘం నాయకుడు శ్రీ వి. రామారావు నిన్న కోరారు.

నిన్న చేసిన ప్రకటనలో, పోలీసుల కాల్పులకు గురైన వారి కుటుంబాలకు వెంటనే పరిహారం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, వారిలో ఎక్కువ మంది అమాయకులని. ఆందోళనతో వారి కెలాంటి సంబంధం లేదని ఆయన తెలియజేశారు.

కొన్ని సందర్భాలలో నష్టపోయిన ఆంధ్రులకు కూడా పరిహారం ఇవ్వాలని కూడా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

తుపాను బాధితులకు ప్రజాసమితి విరాళం

501 రూపాయలు ఇచ్చినట్టు శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్ జూన్ 20 — తుపాను బాధితుల సహాయానికి తెలంగాణా ప్రజాసమితి 501 రూపాయలు విరాళంగా ఇచ్చినట్టు ఆ సంఘం అధ్యక్షులు డాక్టర్ చెన్నారెడ్డి తెలియజేశారు.

ఆయన ప్రకటనలో మాటాడుతూ వ్యక్తిగతంగా తాను వంద రూపాయలు విరాళం ఇచ్చినట్టు కూడా శ్రీ రెడ్డి చెప్పారు.

హైదరాబాద్‌లోని రాజస్థానీ సహాయక కమిటీ ప్రజాసమితి ద్వారా వెయ్యి రూపాయలు విరాళం సంపాదించినట్టు కూడా శ్రీ రెడ్డి చెప్పారు.

వరద నివారణ నిధికి ఒక రోజు వేతనం

ఖాదీబోర్డు ఉద్యోగుల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20— వరద నివారణనిధికి ఒక రోజు వేతనాన్ని ఇవ్వాలని నిన్న ఇక్కడ జరిగిన రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ఉద్యోగుల సమావేశంలో తీర్మానించారు. సమావేశానికి శ్రీ భట్టం శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు

ఖాదీబోర్డు ఉద్యోగులు తమ వేతన నివారణ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి శ్రీ శ్రీరామమూర్తి వరద ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటిస్తారు.

పుదుచ్చేరి, జూన్ 20— పుదుచ్చేరి మధ్య జూన్ 18 వ తేదీరాత్రి లారీకో కారు ఢీకొనగా జరిగిన ప్రమాదంలో డి ఎం. కె శాసనసభ్యుడు శ్రీ ముదుగయ్యన్ గాయపడినట్టు మద్రాసు వార్త.

నార్లమాట

పదవి పదవి యనుచు
పలవరించు నరుడు,
ప్రజల దృష్టి నెఱితో
పలుచబడును;
కూర్చగలవు కీర్తి
కోరని పదవులే
నవయుగాల బాట నార్లమాట

ఆయుధాల తగ్గింపు సమస్య

ఆగస్టులో రష్యాతో చర్చలకు అమెరికా సంసిద్ధత

వాషింగ్టన్, జూన్ 20—ఆయుధాల తగ్గింపు విషయమై అమెరికా, సోవియెట్ యూనియన్‌లు జులై 31, ఆగస్టు 15 వ తేదీల మధ్య చర్చలు జరపగలవని తాను ఆశిస్తున్నట్టు ప్రెసిడెంట్ నిక్సన్ చెప్పారు.

ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న రాత్రి వ్యక్తిగా గోష్ఠిలో మాట్లాడుతూ అట్టి చర్చలకు అమెరికా సంసిద్ధతను తెలియచేస్తూ విదేశాంగ మంత్రి విలియమ్ పి. రాజర్స్ మాస్కోకు ఒక లేఖ పంపారని, దానికి ఇంకా ఎట్టి సమాధానం రాలేదని తెలియజేశారు.

అణ్వస్త్రాల తగ్గింపునకు అమెరికా విధానాన్ని గురించి అమెరికా ఉన్నత స్థాయి వర్గ, పౌర అధికారులు సమీక్షిస్తున్నారని, రష్యాతో చర్చలకు జులై 31 నాటికి సిద్ధంగా వుండగలరని ఆయన చెప్పారు.

ఈ సంధానాలు అనేక కడచిన ఏడాది ఆఖరులో ప్రారంభం కావలసి వున్నవి కాని, చెకోస్లావాకియాలో రష్యా జోక్యంవల్ల జరగలేదని నిక్సన్ చెప్పారు.

ఈ చర్చలు వియన్నా లేదా ఫిన్లాండ్ లో లేదా ఉభయులకు ఆమోదయోగ్యమైన నగరంలో జరగగలవని ప్రెసిడెంట్ నిక్సన్ చెప్పారు.

బొంబాయిలో భారీవర్షం

రవాణా, కమ్యూనికేషన్లకు అంతరాయం

బొంబాయి, జూన్ 20— బొంబాయిలో నిన్నటి నుంచి భారీవర్షం కురవడంవలన రవాణా, కమ్యూనికేషన్లకు అంతరాయం కలిగింది.

నేటి ఉదయం 8–30 గంటలతో అంతమైన ఇరవై నాలుగు గంటలలోను 84.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది, అదేకాలంలో వగుశివార్లలో 92 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది,

సెంట్రల్ పట్టణ రైల్వేలోని బండ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.

భారీ వర్షాలవలన ముంబిసిపల్ బస్సు సర్వీసులకు కూడా అంతరాయం కలిగింది. అనేక మంది కార్మికులు పనులకి రాలేదు.

ఉత్తర బొంబాయిలో రెండు చెట్లు కూలిపోయాయి

ఆంధ్రజ్యోతి

ఆంధ్ర యూనివర్శిటీ ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్ జూన్ 20—

1969 ఏప్రిల్‌లో జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలో దిగువ రిజిస్టర్ నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు. ఇవి ఆంధ్ర యూనివర్శిటీ ప్రాంతానికి చెందిన నంబర్లు.

ఆంధ్ర యూనివర్శిటీ ప్రాంతం

ప్రయివేట్ అభ్యర్థులు

శ్రీకాకుళం జిల్లా

1 6 7 15 16 17 24 29 30 32 40 42 44 58 61 65 70 71 72-81 84 89 92 93 96 100A 10 12 27 30 33 34 40 41 50 51 53 58 207 10 13 14 20 21 31 45 55 59 63 65 69 76 77 78 79 82 83 84 89 309 16 20 22 26 29 36 37 42 48 49 75 86 95 98 403 05 08 10 14 17 20 22 25 28 31 33 36 37 48 52 53 57 58 61 63 65 99 500 01 02 05

విశాఖపట్నం జిల్లా

509 13 14 19 20 21 23 24 26 29 30 34 36 37 40 44 48 50 51 53 54 58 61 62 64 67 69 79 80 89 93 601 02 18 22 30 32 35 45 50 52 54 56 58 61 63 65 69 72 76 81 82 84 87 88 89 98 750 54 61 64 74 83 84 92 99 800 02 04 10 16 20 23 34 38 39 47 48 50 53 69 70 873 74 91 99 96 901 03 05 17 19 20 22 60 63 68 75 976

తూర్పుగోదావరి జిల్లా

1022 32 34 48 54 56 58 60 61 69 70 71 74 78 79 81 89 90 93 98 100A 05 06 09 11 14 16 18 26 30 33 60 61 65 74 78 82 90 85 91 212 13 21 30 32 57 57A 63 64 66 88 90 93 95 99 300 02 07 10 12 15 17 25 27 32 33 36 40 41 61 66 68 70 74 78 85 94 96 97 407 10 10A 12 14 15 19 20 22 030 34 37 40 42 45 47 60 62 64 67 71 77 79 83 85 90 92 519 23 24 1530 1547 49 51 52 56 92 95 98 1608

పశ్చిమ గోదావరి జిల్లా

1611 16 17 21 22 23 29 30 42 43 47 52 54 76 86 89 91 94 95 96 703 06 31 41 56 57 68 69 75 79 80 82 83 94 801 06 09 11 12 15 16 20 21 27 43 52 54 59 65 68 70 78 23 25 25A 27 29 30 33 43 44 47 48 55 56 57 80 82 1901

రెగ్యులర్ అభ్యర్థులు

శ్రీకాకుళం జిల్లా

1219 20 21 26 27 30 32 35 38 39 41 49 50 51 53 55 57 59 60 65 66 78 80 83 88 90 95 98 99

2000 08 14 19 22 25 28 30 32 34 36 38 40 45 52 2054 69 75 86 87 91 93 99 104 05 07 08 10 11 13 20 22 25 27 28 29 44 47 52 55 62 63 65 66 68 75 76 78 80 85 89 93 96 98 200 08 11 13 17 2219 20 22 31 33 35 40 42 48 50 51 53 56 59 60 62 63 65 70 73 75 76 81 83 84 87 90 93 95 97 99 301 02 4302 10 18 19 28 31 33 34 36 44 45 61 76 91 93 98 403 05 07 2410 15 17 26 27 29 36 44 46 58 59 64 67 68 72 74 79 82 96 97 501 05 13 15 17 22 24 26 36 37 39 44 48 50 56 58 60 63 73 87 88 99 600 02 03 2609 10 17 34 35 38 46 52 53 64 65 72 79 81 83 86 87 89 91 92 98 99 703 06 08 09 13 15 17 19 21 30 26 29 31 34 53 55 58 62 70 73 74 75 77 80 81 84 90 97 99 804 14 19 80 23

తూర్పుగోదావరి జిల్లా

2825 27 30 32 34 40 36 38 39 40 42 43 47 2858 59 62 64 72 75 76 79 80 83 91 98 99 903 04 06 08 10 15 18 20 21 23 24 27 29 30 31 33 37 57 58 59 61 64 66 69 70 71 73 74 75 78 79 3009 27 28 30 31 33 36 38 41 44 49 51 52 57 62 64 65 68 69 80 83 87 89 96 100 02 08 10 113 15 20 23 30 49 53 58 61 64 67 68 71 77 80 87 90 91 98 209 10 12 13 14 16 21 23 66 67 70 74 78 82 80 85 88 89 91 92 94 300 02 05 06 07 09 10 13 21 25 30 31 33 35 40 42 45 47 49 50 54 63 80 81 82 84 86 88 90 92 94 96 99 401 02 03 07 08 10 12 16 23 25 30 35 37 40 42 43 47 52 54 56 59 60 61 63 78 85 88 90 92 93 99 215 17 23 25 28 29 32 33 41 57 60 64 65 67 69 72 79 81 86 88 90 94 96 97 99 301 05 07 10 12 16 21 23 26 29 31 32 40 41 43 47 50 52 54 56 62 63 65 66 68 80 83 86 89 93 96 98 400 01 03 05 06 07 12 13 14 16 18 20 29 33 36 39 44 47 51 56 66 67 69 71 74 76 79 81 86 89 90 91 96 503 05 06 08 12 16 17 18 20 47 30 36 37 39 42 44 45 47 48 50 51 52 53 54 55 80 81 83 84 87 90 91 93 96 604 09 14 17 18 23 24 26 27 30 33 34 36 37 38 39 49 50 54 67 68 69 71 72 75 77 79 80 83 85 93 97 99 700 01 04 05 33 35 40 42 43 44 46 47 49 51 52 54 57 60 61 62 63 65 70 72 77 80 82 90 94 96 97 98 800 03 05 09 10 15 16 17 19 23 25 28 30 to 36 38 39 40 42 43 44 46 47 49 51 52 54 57 60 61 62 63 65 70 72 77 80 82 90 94 96 97 98 800 03 05 09 11 13 14 15 20 26 31

విశాఖపట్నం జిల్లా

5895 97 98 99 902 04 13 15 16 23 24 23 30 32 34 43 45 46 53 54 55 57 59 60 62 65 70 72 74 80 81 83 84 89 93 94

6001 05 10 15 16 33 35 40 43 49 51 54 55 59 60 62 72 75 77 80 82 86 88 98 101 02 04 06

6112 15 19 25 26 35 38 40 45 54 57 60 61 63 64 68 70 74 79 85 86 92 94 96 97 99 204 05 06 09 15 23 25 32 34 44 47 48 49 50 52 55 59 60 66 74 75 77 79 84 86 88 90 93 95 96 100 02 03 05 07 10 12 16 21 23 26 29 31 32 40 41 43 47 50 52 54 56 75 77 79 83 85 98 93 96 98 400 01 03 05 06 07 12 13 14 16 18 20 29 33 36 39 44 47 51 56 66 67 69 71 74 76 79 81 86 89 90 91 96 503 05 06 08 12 16 17 18 20 47 30 36 37 39 42 44 45 47 48 50 51 52 53 54 55 80 81 83 84 87 90 91 93 96 604 09 14 17 18 23 24 26 27 30 33 34 36 37 38 39 49 50 54 67 68 69 71 72 75 77 79 80 83 85 93 97 99 700 01 04 05 33 35 40 42 43 44 46 47 49 51 52 54 57 60 61 62 63 65 70 72 77 80 82 90 94 96 97 98 800 03 05 09 11 13 16 17 19 23 25 28 30 to 36 38 39 40 42 43 44 46 47 49 51 52 54 57 60 61 62 63 65 70 72 77 80 82 90 94 96 97 98 800 03 05 09 11 13 14 15 20 26 31

పశ్చిమ గోదావరి జిల్లా

9071 76 79 81 to 85 87 to 90 94 to 99 100 01 to 04 10 11 27 26to34 34 to 39 41 to 43 45 46 49 51 53 55 to 58 60 61 65 66 68 to 77 79 82 83 84 89 90 91 93 95 98 99 200 02 04 05 to 07 09 13 15 to 26 28 to 33 35 38 39 41 42 45 47 to 49 50 54 55 58 59 61 to 65 66 74 77 90 94 95 301 04 05 12 17 19 28 30 40 to 44 48 50 51 54 56 58 to 61 64 65 69 70 72 73 75 76 77 78 80 82 86 88 to 99 400 01 to 41 43 44 to 50 52 to 67 69 70to07 79 81 82 83 86 87 89 90to 98 500 01 to 11 13 14 15 17 13 to 30 2224 25 27 29 30 33 39 42 44 46 47 51 54 55 57 to62 65 66 68 69 73 74 76 77 79 81 to 83 85 to 89 91 to 94 96 97 99 604 05 to 07 10 11 12 16 17 19 to 24 25 32 35 37 39 40 41 43 45 to 48 50 51 53 54 57 to 59 66 70 74 77 78 81 to 87 92 95 99 701 06 07 09 13 15 16 17 18 9723 25 29 to 32 36 40 45 46 48 49 51 52 54 to 59 63 65 to 71 74 to 78 81 83 to 86 88 to 98 801 9803 01 10 14 to 25 29 to 32 34 35 37 39 to 42 44 to 54 55 56 57 to 60 62 to 67 70 to 79 80 83 85 86 88 to 90 92 9900 08 09 11 12 18 19 20 23 24 26 32 33 37 38 39 47 to 51 54 55 60 64 67 70 73 74 75 76 77 to 79 84 85 95 to 97 98 99

1001 02 to 05 12 13 14 16 to 18 19 21 22 24 to 26 29 to 33 35 to 38 39 44 47 to 49 51 to 53 55 62 73 74 76 to 80 86 88 89 93 97 103 09 10 to 13 15 17 to 22 26 to 32 34 35 37 to 41 43 to 46 48 to 56 59 60 to 64 67 68 70 to 90 92 to 93 201 02 to 16 19 21 22 25 27 to 38 40 to 49 53 to 56 58 60 62 to 65 68 70 73 74 77 to 80 86 87 89 to 93 97 303 04 06 to 08 12 to 18 20 22 to 27 30 to 33 35 36

1034 48 49 51 56 57 59 60 62 to 64 67 69 71 76 77 to 80 82 to 85 87 91 to 93 96 to 99 401 02 to 08 11 14 17 to 19 22 24 to 27 30 33 39 41 43 46 49 52 53 59 to 61 63 66 69 70 72 76 78 79 81 to 83 89 91 95

10500 01 02 06 07 to 13 18 to 21 23 33 62 63 to 70 72 73 74 76 to 84 86 to 97 99 600 01to10 13 18 19 22 to37 39 41 42 44 to 57 59 to 63 65 to 71 74 to 77 79

10680 81 88 90 93 95 700 01 02 04 06 07 14 20 22 25 38 39 to 43 45 to 52 10754 56 65 66 68 78 80 81 84 to 89 93 to 95 98 801 03 04 07 08 09 10

10813 14 to 17 20 to 32 34 to 41 44 45 10846

10855 61 62 63 66 to 69 77 78 80 83 to 94 98 99 900 01 02 03 10907

10903 10 to 13 15 22 23 24 26 to 31 10933

10942 43 44 45 54 to 64 66 68 69 to 71 10973

10974 79 89 95 97 11000 05 12 14 15 16 11026 30 31 33 42 47 51 52 54 57 59 62 66 71 72 73 78 79 to 81 83 87 to 88 93 95 97 103 04 05 to 07 12 to 17 24 25 28 30 33 34 36 37 40 44 45 50 53 to 56 59 60 61 62 66 67 69 70 to 75 78 79 81 83 84 86 88 92 93 95 97 201 02 03 05 to 10 12 16 17 19 21 to 42 44 to 48 50 to 56 58 to 69 71 72 73 74 77 79 to 82 84 86 90 to 99 302 04 05 06 08 10 to 24 26 to 27 31 to 33 38 40 to 44 46 48 49 51 to 72 73 402 09 12 to 16 24 to 26 28 29 32 to 38 41 46 47 55 63 71 74 80 85 89 94 95 96 99 to 501 05 07 08 10 11 13 16 17 20 to 23 26 to 29 31 32 to 34 36 to 38 40 to 42 44 47 48 58 63 68 69 71 72 75 76 to 85 87 to 606 07 08 09 14 16 17 18 20 22 23 25 to 30 32 37 to 45 46 50 54 to 54 56 57 59 61 62 70 72 to 74 77 81 84 86 87 88 91 92 96 99 to 703 07 to 13 16 to 19 21 to 24 25 33 34 37 40 to 44 46 47 49 55 56 57 65 67 70 71 73 76 to 81 83 86 87 88 89 92 94 97 98 99 801 03 04 05 06 07 11 12 13 14 15 16 17 18 11819 21 22 25 27 31 33 35 37 41 52 57 65 to 67 69 71 to 77 81 85 to 87 91 92 94 96 97 98 701 02 05 to 07 11 to 14 16 18 19 21 22 24 30 32 33 35 38 39 41 46 52 53 54 57 60 62 68 to 70 73 76 77 79 84 86 88 89 93 97 1200 to 12 14 to 16 18 to 21 23 to 26 35 38 40 41 44 45 47 50 56 58 60 64 66 70 to 74 78 80 84 86 88 89 93 97 100 03 05 to 08 10 11 12 14 16 17 19 20 22 24 27 30 to 33 35 36 12166 67 69 to 71 75 to 77 79 81 83 85 86 89 97 99 202 03 04 06 to 14 16 17 19 20 22 to 25 27 30 32 37 38 39 122 40 50 51 52 54 to 59 64 to 68 70 7173 77 82 83to 86 89 90 92 93 95 97 302 05 to 08 10 11 12 14 to 19 21 to 23 25 28 29 30 32 34 35 38 41 43 44 46 to 48 50 52 54 56 57 59 60 61 63 67 68 70 to 72 73 75 to 81 83 85 86 87 88 89 91 to 98 701 to 06 09 to 12 13 18 20 to 24 27 29 31 to 35 37 38 39 41 42 43 51 54 55 59 60 61 67 to 71 75 76 79 80 81 82 84 87 89 90 92 94 95 97 98 99 to 804 05 06 08 09 11 13 14 15 16 18 19 25 32 40 41 42 44 52 to 66 67 68 70 72 75 76 79 to 803 10 11 15 16 18 19 25 32 40 41 42 44 52 to 66 67 68 70 72 75 76 79 to 80 86 to 91 92 96 98 99 901 03 to 11 13 17 21 to 26 28 29 31 32 34 35 38 39 40 44 48 to 52 54 to 63 65 67 to 69 79 80 84 85 to 88 90 92 94 95 96 99 21000

21001 03 05 06 07 10 11 14 16 17 18 20 22 24 26 to 32 34 36 37 38 40 42 45 46 48 50 53 54 56 5 60 61 62 64 66 68 72 74 76 77 78 82 88 97 98 102 03 07 09 12 13 15 18 19 20 22 to 2 6 29 30 33 39 40 41 to 53 55 56 57 59 60 62 64 67 to 73 75 to 86 89 90 91 92 93 96 97 98 201 02 04 05 06 08 10 12 16 38 40 45 50 53 54 55 57 58 59 62 64 to 67 69 71 to 84 85 86 88 89 90 91 95 97 98 301 02 03 04 06 09 10 11 13 14 16 17 20 33 50 53 55 to 58 60 62 63 64 to 72 75 76 77 79 80 82 84 85 86 89 to91 93 97 to 100 02 03 to 09 12 to 19 21 to 24 31 32 to 38 41 42 44 to46 48

13151 54 to 56 59 64 65 82 to 90 93 96 200 01 to 07

గత ఆదు నెలల కాలంలో తెలంగాణా పరిస్థితి పట్ల ముఖ్యమంత్రి వ్యవహరించిన తీరును గురించి శ్రీ సంజీవయ్య విమర్శించిన సమయాలు అయినకు, శ్రీ బ్రహ్మానందరెడ్డికి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

"మాకు శ్రీ సంజీవయ్య ఒక్కరే వాయకుడుకాదు" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

అందుకు శ్రీ సంజీవయ్య ఇదు లు చెబుతూ "నేను ఒక విధేయుడనైన కార్యకర్తను మాత్రమే అని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వైదొలగింది ప్రెసిడెంట్ పాలన విధింపడం తప్ప వేరే గత్యంతరం లేదని శ్రీ సంజీవయ్య స్పష్టంచేశారు.

శ్రీ పి. వి. గుప్తా: "ముఖ్యమంత్రిగా మీరే వుంటే మీరు ఏంచేసేవారు?" అని ప్రశ్నించారు

శ్రీ సంజీవయ్య: "నేను ఆదు నెలల క్రితమే రాజీనామా చేసివుండేవాడిని."

శ్రీ మర్రి చెన్నారెడ్డి: "శ్రీ బ్రహ్మానందరెడ్డి వైదొలగితే, ముఖ్యమంత్రి పదవి బాధ్యతలను స్వీకరించడానికి మీరు సంసిద్ధంగా వున్నారా?"

శ్రీ సంజీవయ్య: నేను గాని లేదా శ్రీబ్రహ్మానందరెడ్డిగాని లేదా ఇంకెవరైనా గాని ప్రస్తుతం వెంటనే ప్రాంత పరిస్థితి పునరుద్ధరించలేరు. అందువల్లనే నేను ప్రెసిడెంటుపాలన విధించాలని కోరుతున్నాను. మీకు అంగీకారమైతే శ్రీ బ్రహ్మానందరెడ్డికి మరి ఒకటి లేదా రెండునెలలు వ్యవధినిచ్చి, పరిస్థితిని ఆయన అదుపు చేయగలరేమో చూడండి"

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

అప్పుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం లేచి తెలంగాణా ప్రాంతంలో మాత్రమే ప్రెసిడెంట్ పాలన విధించాలని కోరారు. తెలంగాణాలో అత్యంత పరిస్థితి ప్రకటనే ఇది సాధ్యం కావచ్చునని ఆయన వాదించారు.

ప్రస్తుత మంత్రివర్గాన్ని వైదొలగించకుండా, తెలంగాణా వ్యవహారాల విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆదేశాలు జారీ చేయడం తమ సూచనవల్ల సాధ్యమని కూడా ఆయన చెప్పారు.

అయితే ఈ సూచనలోని రాజ్యాంగ సంబంధమైన అంశాల గురించి కక్షిదారుడు సందేహాలను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణాలో అత్యంత పరిస్థితిని ప్రకటించాలన్న సూచనను వారు అంగీకరించలేదు.

హైదరాబాద్‌లో పోలీసు కాల్పులలో అమాయక ప్రజలు మరణించడంపట్ల శ్రీ మూర్తిదేశాయ్ విచారం వ్యక్తపరచినప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి వాదనకు అడ్డగిన జరిగి, సమర్థన చేకూరింది

"ప్రభుత్వ ఆస్తిగాని, ప్రయివేట్ ఆస్తిగాని లూటీ చేయబడుతున్నప్పుడు నే పేలు చేయాలి? దౌర్జన్య దర్శకను, దహన కాండ చూస్తూ ఊరుకొనాలా?" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎత్తిచూపాడు.

శ్రీ చవాన్ వివరణ

నేటి ఉదయం వర్చలను హోంమంత్రి శ్రీ చవాన్ ప్రారంభిస్తూ, హైదరాబాద్‌లో తాము తప్పుడు జరిపినప్పుడు వివిధ వర్గాల వారు వెలిబుచ్చిన అభిప్రాయాలను వివరించారు.

1956 లో ఆంధ్రలో తెలంగాణా విలీనం అయినప్పుడు, విలీనానికి అర్థం తరం చెప్పిన అల్పసంఖ్యాక వర్గాలవారు ఇప్పుడు రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా వున్నట్లు శ్రీ చవాన్ తెలిపారు.

తరువాత సభ్యులు పార్టీ పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలను తప్పకు స్వీకరించారు.

శ్రీ చవాన్ ఆందోళన

హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈ సమావేశం ముగిసిన తరువాత పత్రికలవారితో మాటాడుతూ, తెలంగాణా వాయకుల దోరణివల్ల ఆందోళన వెలిబుచ్చారు.

"వారిని ఆహ్వానించినప్పుడు, వారు తిప్లీపడ్డారు. చెప్పవలసినదేదో చెప్పి వుండవలసింది" అని ఆయన అన్నారు.

తెలంగాణా పి. సి. సి. నాయకులపై చర్య సమస్య

ప్రత్యేక తెలంగాణా పి. సి. సి. ఏర్పాటు చేసిన వాయకులపై క్రమశిక్షణ చర్య గైకొనాలని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేటి ఉదయం సమావేశంలో సూచించగా, అందుకు వర్కింగ్ కమిటీ సముఖాభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

అయితే 'తొందరపడి' ఎట్టి చర్య గైకొనవలదని శ్రీ ఎస్. కె. పాటిల్ హెచ్చరించడంతో నిర్ణయాన్ని వాయిదా వేశారు.

శ్రీ సంజీవయ్య సూచన

ముగ్గురు తెలంగాణా వాయకులు శ్రీయుతులు కొక్కారావు రామచంద్రారెడ్డి, రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజులను పిలిపించి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని శ్రీ సంజీవయ్య తొలుత సూచించారు.

అయితే శ్రీ వి. బి. రాజును పిలిపించడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి అభ్యంతరం చెప్పడంతో, ఆయనను ఆహ్వానించే ప్రతిపాదనకు వర్కింగ్ కమిటీ స్వస్తి చెప్పింది.

అప్పుడు డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీల పేరును సూచించడం జరిగింది. "వారు ఇప్పుడు తమ కార్యక్రమంలో తీరిక లేకుండా వున్నారు. వారు వస్తారా" అని శ్రీ నిజలింగప్ప వ్యాఖ్యానించారు.

వారిని ఆహ్వానిస్తే ఒక "ఉపద్రవం" వారికో సంప్రతింపులు జరపాలని ఒక సభ్యుడు సూచించారు.

అందువల్ల, చివరకు ఈ ఇద్దరు వాయకులుసహా శ్రీ కొక్కారావు, శ్రీ రామచంద్రారెడ్డిలతోపాటుగా రేపటి వర్కింగ్ కమిటీ సమావేశానికి పిలవాలని నిర్ణయించారు.

శ్రీ సంజీవయ్య, శ్రీ బ్రహ్మానందరెడ్డిల మధ్య వాగ్వివాదం

గత ఆదు నెలల కాలంలో తెలంగాణా పరిస్థితి పట్ల ముఖ్యమంత్రి వ్యవహరించిన తీరును గురించి శ్రీ సంజీవయ్య విమర్శించిన సమయాలు అయినకు, శ్రీ బ్రహ్మానందరెడ్డికి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.

"మాకు శ్రీ సంజీవయ్య ఒక్కరే వాయకుడుకాదు" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

అందుకు శ్రీ సంజీవయ్య ఇదు లు చెబుతూ "నేను ఒక విధేయుడనైన కార్యకర్తను మాత్రమే అని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వైదొలగింది ప్రెసిడెంట్ పాలన విధింపడం తప్ప వేరే గత్యంతరం లేదని శ్రీ సంజీవయ్య స్పష్టంచేశారు.

శ్రీ పి. వి. గుప్తా: "ముఖ్యమంత్రిగా మీరే వుంటే మీరు ఏంచేసేవారు?" అని ప్రశ్నించారు

శ్రీ సంజీవయ్య: "నేను ఆదు నెలల క్రితమే రాజీనామా చేసివుండేవాడిని."

శ్రీ మర్రి చెన్నారెడ్డి: "శ్రీ బ్రహ్మానందరెడ్డి వైదొలగితే, ముఖ్యమంత్రి పదవి బాధ్యతలను స్వీకరించడానికి మీరు సంసిద్ధంగా వున్నారా?"

శ్రీ సంజీవయ్య: నేను గాని లేదా శ్రీబ్రహ్మానందరెడ్డిగాని లేదా ఇంకెవరైనా గాని ప్రస్తుతం వెంటనే ప్రాంత పరిస్థితి పునరుద్ధరించలేరు. అందువల్లనే నేను ప్రెసిడెంటుపాలన విధించాలని కోరుతున్నాను. మీకు అంగీకారమైతే శ్రీ బ్రహ్మానందరెడ్డికి మరి ఒకటి లేదా రెండునెలలు వ్యవధినిచ్చి, పరిస్థితిని ఆయన అదుపు చేయగలరేమో చూడండి"

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

అప్పుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం లేచి తెలంగాణా ప్రాంతంలో మాత్రమే ప్రెసిడెంట్ పాలన విధించాలని కోరారు. తెలంగాణాలో అత్యంత పరిస్థితి ప్రకటనే ఇది సాధ్యం కావచ్చునని ఆయన వాదించారు.

ప్రస్తుత మంత్రివర్గాన్ని వైదొలగించకుండా, తెలంగాణా వ్యవహారాల విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆదేశాలు జారీ చేయడం తమ సూచనవల్ల సాధ్యమని కూడా ఆయన చెప్పారు.

అయితే ఈ సూచనలోని రాజ్యాంగ సంబంధమైన అంశాల గురించి కక్షిదారుడు సందేహాలను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణాలో అత్యంత పరిస్థితిని ప్రకటించాలన్న సూచనను వారు అంగీకరించలేదు.

హైదరాబాద్‌లో పోలీసు కాల్పులలో అమాయక ప్రజలు మరణించడంపట్ల శ్రీ మూర్తిదేశాయ్ విచారం వ్యక్తపరచినప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి వాదనకు అడ్డగిన జరిగి, సమర్థన చేకూరింది

"ప్రభుత్వ ఆస్తిగాని, ప్రయివేట్ ఆస్తిగాని లూటీ చేయబడుతున్నప్పుడు నే పేలు చేయాలి? దౌర్జన్య దర్శకను, దహన కాండ చూస్తూ ఊరుకొనాలా?" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎత్తిచూపాడు.

శ్రీ చవాన్ వివరణ

నేటి ఉదయం చర్చలను హోంమంత్రి శ్రీ చవాన్ ప్రారంభిస్తూ, హైదరాబాద్‌లో తాము తప్పుడు జరిపినప్పుడు వివిధ వర్గాల వారు వెలిబుచ్చిన అభిప్రాయాలను వివరించారు.

1956 లో ఆంధ్రలో తెలంగాణా విలీనం అయినప్పుడు, విలీనానికి అర్థం తరం చెప్పిన అల్పసంఖ్యాక వర్గాలవారు ఇప్పుడు రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా వున్నట్లు శ్రీ చవాన్ తెలిపారు.

తరువాత సభ్యులు పార్టీ పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలను తప్పకు స్వీకరించారు.

ఫిష్ ప్లేట్ల తొలగింపు

మహబూబ్‌నగర్, జడ్‌చర్ల స్టేషన్ల మధ్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జూన్ 20 — సౌత్ సెంట్రల్ రైల్వేకి చెందిన నిజాం, హైదరాబాద్ వారి సెక్షన్‌లో కంకరఎరి—వాగలపల్లి పేరున మధ్య రైలు మార్గంపై కొందరు దుండగులు ఇక్కడ నీ ఫిష్ప్లేటు లేని అడ్డంకులు కలిగించినట్లు, పరిణామంగా మద్రాసు-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ సెక్షన్‌లో 32 నిమిషాలపేపు కలిపివేయవలసి వచ్చినట్లు తెలుస్తున్నది. ఇంకనీ, రైలుకు చెందిన మొదటి బోగీ నీ పట్టాపై ఎక్కాయని, అయినా ఎట్టి నష్టం సంభవించలేదని తెలుస్తున్నది.

ఫిష్‌ప్లేట్ల తొలగింపు

నిజాంద్రాబాద్-బోరాబండం సెక్షన్‌లో జడ్ చెర్ల—మహబూబ్‌నగర్‌ల మధ్య ఫిష్ ప్లేటును తొలగించినట్టు కనుగొన్నారు.

స్లీపర్లకు నిప్పు

విజయవాడ డివిజన్‌లో బరవపురం-చెలమల మధ్య. చెలమ—దూలాలకుంట స్టేషన్ల మధ్య అనేక స్లీపర్లకు నిప్పు పెట్టినట్లు తెలుస్తున్నది. గుంటూరు—గుంతకల్లు పాసెంజర్ రైలు డ్రైవర్ వెంటనే రైలును ఆపి, నిప్పును ఆర్పివేశాడు. ఈ సంఘటన పరిణామగా గిడుగు—గుంటూరు పాసెంజర్ రైలును బరవపురం వద్ద 7 నిమిషాలపేపు నిలిపివేయవలసి వచ్చింది.

పాట్న, జూన్ 19— వియత్నాం శాంతి వర్చలలో ఉభయ వర్గాలు తమ తమ వాదాలకు మరింతగా కట్టుబడివుండడంతో నేడు ప్రతిష్టంభన మరింత పెరిగింది.

"పారిశ్రామికాభివృద్ధి ప్రధాన లక్ష్యం కావాలి"

కాంగ్రెస్ కార్యవర్గం సమావేశంలో ఆర్థిక సమస్యలపై చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ జూన్ 20—

దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను గురించి, దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి పార్టీ అనుసరించవలసిన విధానాన్ని గురించి కాంగ్రెస్ కార్యవర్గం నేటి ఉదయం సమావేశంలో చర్చ ప్రారంభించింది.

చర్చను డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ ప్రారంభించారు. చర్చలో శ్రీ కె. కామరాజ్, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ డి. సంజీవయ్య మరికొంతమంది పాల్గొన్నారు.

భూసంస్కరణలను త్వరితంగా అమలు జరపడం వలన లాభనష్టాలు, ఉచిత పారిశ్రామిక విద్య ఏర్పాటు, గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలు, ప్రోత్సాహక పేతనాలు లాంటి వాటిని చర్చలో పాల్గొన్న వారు తమ ప్రసంగాలలో ప్రస్తావించారు.

"బ్యాంకుల జాతీయకరణ విషయం ఏమిటి?" అని శ్రీ కామరాజ్ ప్రశ్నించినట్లు తెలుస్తున్నది. నేటి మధ్యాహ్నం తిరిగి సమావేశమైనప్పుడు ఆ సమస్యను గురించి నిర్దిష్టంగా చర్చ జరుపుతారు.

పార్టీ అనుసరించే ఏ ఆర్థిక విధానాలైనా పారిశ్రామికాభివృద్ధి ప్రధానలక్ష్యంగా ఉండాలని అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప చెప్పారు.

(7 వ కాలం తరువాయి)

జిల్లాలో 1250 వరంగల్ జిలాలో 1850 మంది హైదరాబాద్ జిలాలో మిగిలిన వారు సత్యాగ్రహం జరిపినట్లు వారు చెప్పారు.

వీరు కాక నల్గొండ జిల్లాలో 400 మంది సత్యాగ్రహం జరిపినట్లు. కానక సభ్యులు శ్రీ శ్రీనివాసరావు ఇంటిముందు 25 మంది మహిళలు ధరణ జరిపినట్లు తెలుస్తున్నది

జంట నగరాలలో 58 కేంద్రాలవద్ద 80 మంది స్త్రీలతోసహా 940 మంది సత్యాగ్రహం జరిపినట్లు ప్రజాసమితి వర్గాలు చెబుతున్నాయి

సంగారెడ్డి

మెదక్ జిల్లా సంగారెడ్డి, నారాయణ్ ఖేడ్, జోగిపేట పట్టణాలలో సత్యాగ్రహం జరిపారు. సంగారెడ్డిలోనే 625 మంది ప్రజాసమితి నాయకుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి నాయకత్వాన సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

న్యాయవాదులు శ్రీయుతులు ఎల్. నరసింహారెడ్డి, శివాగౌడ్, పి. వీరారెడ్డి వందాయతి నిర్వహించలు, సభ్యులు సత్యాగ్రహం జరిపారు వీరిని అందరిని అరెస్టు చేశారు.

హైదరాబాద్, నిర్మల్, మెదక్ పిడ్డి పేట, గజ్వేల్‌లలోకూడా సత్యాగ్రహం జరిగింది.

సంగారెడ్డివద్ద జరిగిన సత్యాగ్రహ ప్రదర్శనను నిజామబెంగాల్ మంత్రి శ్రీ బి. పి. మండల్, వార్ధాదారా సభ్యుడు శ్రీ చిత్రాలను చూశారు

తాము రేపు ఉదయం 10 గంటల మంచి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం, ఇతర పనుల జరిపికారుల కార్యాలయాల ముందు పికెటింగ్ జరుపుతామని శ్రీ జి.రెడ్డి నాయకత్వానగల ప్రజాసమితి వారు ప్రకటించారు.

తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారం

అవసరమని ఫార్వర్డ్ బ్లాకు నాయకుల ప్రకటన

రాష్ట్రంలో ప్రెసిడెంట్ పాలన విధించి, తెలంగాణాలో రిఫరెండం జరపాలని సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, జూన్ 20—

రాష్ట్రంలో వెంటనే ప్రెసిడెంట్ పాలన విధించి ప్రత్యేక రాష్ట్ర వాంఛ విషయమై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనడానికి తెలంగాణా ప్రాంతంలో రిఫరెండం జరపాలని పశ్చిమబెంగాల్ న్యాయమంత్రి శ్రీ బి. పి. మండల్, పార్లమెంట్ సభ్యుడు శ్రీ జ్యోతిబసు (ఇద్దరు ఫార్వర్డ్ బ్లాకుకు చెందిన వారే) నేడు కోరారు.

తెలంగాణా పరిస్థితిని గురించి తెలుసుకొనడానికి ఈ వాయకులిద్దరు ఇక్కడకు వచ్చారు. తెలంగాణా ఉద్యమం బహుళ వ్యాప్తమైనదని, ప్రజా ఉద్యమమనే అభిప్రాయం తాము విన్నదానివిబట్టి, చూచిన దానివిబట్టి తాము ఉత్సహిస్తున్నట్లు వారు సదిక్కడ వత్రికా గోష్ఠిలో చెప్పారు. కొందరు స్వార్థపరులు ఈ ఆందోళనను ప్రారంభించారన్న వాదనతో తాము ఏకీభవించడంలేదని చెప్పారు.

ప్రజా ఉద్యమాన్ని ప్రభుత్వం అణచివేయడానికి ప్రయత్నిస్తున్నదని. ఇంత వరకు 25 వేల మంది సత్యాగ్రహంలో పాల్గొన్నారని తమకు చెప్పారని, ఉద్యమ తీవ్రతను ఈ విషయం స్పష్టం చేస్తున్నదని వారు వివరించారు.

ఇది శాంతిభద్రతలకు సంబంధించిన సమస్య కాదని, కేంద్రానికి, రాష్ట్రానికి కూడా సంబంధించిన రాజకీయ సమస్య అని వారు స్పష్టం చేశారు.

స్కూల్స్, కాలేజీలు గత ఆదు నెలలుగా మూత పడిఉండి తెలంగాణాలో విద్యా వ్యవస్థ స్తంభించిపోయినదని, భారతదేశ చరిత్రలో ఇంతకు ముందెన్నడూ ఈ విధంగా జరగలేదని వారు పేర్కొన్నారు.

దీనికి తోడుగా ఎస్. జి. ఓ. లు కూడా సమ్మె చేయడంతో పరిపాలనాయంత్రాంగం కూడా స్తంభించినదని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని వాస్తవ పరిస్థితిని అవగాహన చేసుకొనలేదని వారు చెప్పారు.

"రాజకీయ పరిష్కారం అవసరం"

తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందున ప్రజాంత పరిస్థితి పునరుద్ధరణకు రాజకీయ సంబంధమైన చర్యలను తక్షణమే గైకొనాలని వారు అభిప్రాయపడ్డారు.

ఆందోళన సందర్భంగా అరెస్టయిన వారందరినీ విడుదల చేయాలని, పోలీసుల అత్యాచారాల విషయమై న్యాయవిచారణ జరిపించాలని వారు కోరారు.

శ్రీ మండల్, శ్రీ బసులు తమ అభిప్రాయాలను వివరిస్తూ వివేచకను పార్వర్డు బ్లాకు అధిష్ఠాన వర్గానికి సమర్పిస్తామని వారు ఇక్కడనున్న వర్గాలకు తెలిపారు.

వారు ఇక్కడనున్న రెండురోజుల కాలంలో వారిని ప్రజాసమితికి చెందిన శ్రీ నారాయణరావు శ్రీ పి. మాణిక్‌రావులు నగరంలో వివిధ ప్రాంతాలకు తీసుకువెళ్ళి పరిస్థితి గురించి వివరించారు.

విద్యామంత్రి శ్రీ పి వి నరసింహారావు పార్లమెంటు సభ్యురాలు శ్రీ లక్ష్మీకాంతమ్మను కూడా వారు కలుసుకొని, ఆందోళనకు సంబంధించి వారి అభిప్రాయాలను తెలుసుకొన్నారు.

మిర్యాలగుడాలో 100 మంది అరెస్టు

మిర్యాలగుడా, జూన్ 19— ప్రజాసమితి నిర్వహిస్తున్న తెలంగాణా ఉద్యమం ప్రకారంగా జరుగుతున్నది. విద్యార్థులు ఆర్. డి. ఓ. కార్యాలయం వద్ద పికెటింగ్ చేస్తున్నారు. ఇంతవరకు వందమంది అరెస్టు అయారు.

తెలంగాణాలో సత్యాగ్రహం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జూన్ 20— తెలంగాణా ప్రాంతంలో సత్యాగ్రహం ప్రారంభిందాలని కడు నవివారం సంఘం నిర్ణయించింది.

సంఘం కార్యవర్గం నేడు సమావేశమై వస్తుల నిరాకరణ ఉద్యమం ప్రారంభిందాలని ఎన్నయిన్ కంట్రాక్టర్స్, కల్లు నవివారసహకార సంఘానికు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో అవిశ్రాంత పరిస్థితి నెలకొనివుండడం దుస్థా రానున్న వేరం పాటలను వాయిదా వేయాలని కోరారు. వాయిదా వేయని పక్షంలో వేలంపాటలను బహిష్కరిందగలమని కార్యవర్గం పేర్కొన్నది.

సిరిసిల్ల సంఘం నిర్ణయం

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల కాలూకా కలువనివారల సంఘం ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని బలపరుస్తూ సత్యాగ్రహం ప్రారంభించాలని నిర్ణయించింది.

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేసి రాష్ట్రపతి పాలన విధించాలని అది ఒక తీర్మానంలో కోరింది.

తెలంగాణా లెజిస్లేటర్స్‌చే యూత్ కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి

ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి వ్యతిరేకంగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం నిర్ణయం గైకొన్నందుకు నిరసన సూచకంగా తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణా లెజిస్లేటర్లకు యూత్ కాంగ్రెసు నాయకులు శ్రీ రాజేశ్వరరెడ్డి, ఎస్. గామ చెంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రజాసమితి నిర్వహిస్తున్న సత్యాగ్రహాలలో అసంఖ్యాకంగా పాల్గొనవలసిందని వీరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆదిలాబాద్‌లో మహిళల సదస్సు

ఆదిలాబాద్‌లో శ్రీమతి కుందాకాన అధ్యక్షతన మొన్న ఒక మహిళా సదస్సు జరిగింది. శ్రీమతి వి. పుష్పావతి ప్రారంభించిన ఈ సదస్సులో శ్రీమతి అచ్యుత రెడ్డి, శ్రీమతి పసోత్తమరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు. పదవర్తిలో జరిగిన పోలీస్ కాల్పులను ఖండించారు, ప్రత్యేక తెలంగాణా కోరుతూ ఒక తీర్మానం చేశారు.

శ్రీ వెంకటేశం ప్రకటన

వరంగల్‌లో జరిగినపోలీసు కాల్పులలో ముగ్గురు దుకాణ ఉద్యోగులు మరణించారని, దుకాణ ఉద్యోగుల సంఘం నాయకుడు శ్రీ డి. వెంకటేశం వెల్లడించారు.

కరీంనగర్, వరంగల్ జిల్లాలలో ప్రజాసమితి నాయకుల పర్యటన

జూన్ 25 నుండి ప్రజాసమితి నాయకులు శ్రీయుతులు ఇంద్రా విఠల్‌పిటి, బి. సత్యనారాయణరెడ్డి కరీంనగర్, వరంగల్ జిల్లాలలో పర్యటిస్తారు. వారు బహిరంగ సభలలో ఉపన్యాసాలు ఇస్తారు.

శ్రీ వెంకటదాస్ తాడ్కా

సత్యాగ్రహం జరిపిన తమ కుటుంబంలోని మిగతా సభ్యులతో పాటు అరెస్టు అయి జైలు శిక్ష పొందిన 78 ఏళ్ళ శ్రీ వెంకటదాస్ తాడ్కా ప్రతీకార చర్యలను నిలిపి వేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనిచో తెలంగాణా ఉద్యమం తీవ్రతరం చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణా కార్మిక వర్గాల కేంద్ర కార్యావరణ సమితి జూన్ 22 వ తేదీన సమావేశం కానున్నదని, ప్రాంతంలోని పరిస్థితులను సమీక్షించి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించగలదని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గోవిందారావు పిల్లలిందారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం అభిప్రాయం, కాంగ్రెసు అధ్యక్షులు, ఎదవి ప్రకటనలు తెలంగాణా ప్రజలముందువున్నాయని, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుసమస్య లేదని వారు స్పష్టపరచినట్లు వత్రికలద్వారా వెల్లడయిందని, ఇట్టి పరిస్థితి కొట్టివేస్తూ తెలంగాణా ప్రజలు తనకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఇచ్చిన ఆహ్వానాన్ని ఆమోదించడానికి సమ్మతించలేదని డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు.

వేయిమంది ఎస్. జి. ఓ. ల సత్యాగ్రహం

శ్రీ అమోస్ ప్రకటన

హైదరాబాద్ జూన్ 20— తెలంగాణా ఉద్యమంపట్ల సంఘీభావం ప్రకటనకు మూడవగా వేయిమంది ఉద్యోగులు నేడు సత్యాగ్రహం జరిపినట్లు తెలంగాణా ఎస్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. అమోస్ ప్రకటించారు.

78 మంది ఎస్. జి. ఓ. లు అత్యవసర సర్వీసులు అర్జెన్స్ క్రింద అరెస్టు అయినట్లు శ్రీ అమోస్ వేడు యు. ఎన్. ఐ విలేకరికి తెలిపారు.

'మేము ప్రభుత్వంలో ఒక భాగం కనుక మమ్ములను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తనకు తానే అరెస్టు చేసుకొంటున్నది," అని శ్రీ అమోస్ పేర్కొన్నారు.

శాంతియుతంగా సత్యాగ్రహం జరుపుతున్న ఎస్. జి. ఓ. లను అరెస్టు చేస్తున్న ప్రభుత్వ న

శ్రీకాకుళం జిల్లా ఏజన్సీ ప్రాంతంలో నక్సలైట్ల దాడులు

అణచివేయగలమని కేంద్ర మంత్రి శ్రీమతి పూల్ రేణు గుహ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, జూన్ 20 — శ్రీకాకుళం జిల్లా ఏజన్సీ ప్రాంతాలలో నక్సలైట్ల దాడులను అరికట్టేందుకు, గిరిజనుల అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందజేయడానికి జిల్లా అధికారులతో, ప్రజాప్రతినిధులతో కేంద్ర సమాజ సంక్షేమశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి పూల్ రేణు గుహ మొన్న చర్చించి ఉన్నారు.

ఆమె శ్రీకాకుళం జిల్లా ఏజన్సీ ప్రాంతాలలో పీరంపేట, కొత్తూరు, జిల్లేడి భద్ర మరియు సుమ్మలక్ష్మీపురం ప్రాంతాలలో పర్యటించారు.

జిల్లా కలెక్టరు శ్రీ యుగంధర్, విశాఖ జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శరదామ్ గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ కమలా మనోహరరావు, పోలీసుసూపరింటెండెంటు ప్రభృతులు మంత్రిని అనుసరించారు.

ఈ పర్యటనలో శ్రీమతి గుహ గిరిజన ప్రాంతాలలో ప్రజల స్థానికావసరాలను తెలిసికోవడానికి ప్రయత్నించారు. వివిధ వర్గాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులతో ఆమె చర్చలు సాగించారు.

వియ్యాన్ని చవకగా అమ్ముకోవలసిన, వివిధపాయం కల్పించి, పాఠశాలలను స్థాపించి అభివృద్ధి చేయవలసినవిగిరిజనులు కోరారు.

జిల్లా కలెక్టరు శ్రీ యుగంధర్ స్థానిక అధికారులతో చర్చించి అక్కడికక్కడే వారికి సదుపాయాలను కలిగించడానికి చిల్లర పర్యటనల్ని తీసికొన్నారు.

వసుపు, అల్లం, జొన్న పండించే రైతులకు బుణాలను మంజూరుచేసే విధానాలు చేశారు.

కొత్తూరులో గ్రామ ప్రముఖులు నక్సలైట్లవల్ల తమకు కలుగుతున్న భయాందోళనలను మంత్రికి వివరించారు. నక్సలైట్లు ఎవరంటులను దండుకుతామంటూ బెదరించారని ఉత్తరాలను జిల్లా కలెక్టరుకు చూపుతామన్నారు.

జిల్లాలో ప్రజలు మంత్రికి వినతిపత్రాన్ని సమర్పిస్తూ పెద్దపులుల పోలీసులను పంపి నక్సలైట్ల దౌర్జన్యాలను అడకపోతే తమ మాన ప్రాణాలు దక్కవన్నారు.

నక్సలైట్లను అన్నివిధాల అణచివేస్తామని, స్థానిక ప్రజలు అందుకు సహకరించవలెనని, అన్నవస్త్రాలు, వసతి, విద్య మరియు సౌకర్యాలు కలిగించవలసినదిగా అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు అంతా గిరిజన సంక్షేమానికి పాటుపడవలెనని మంత్రి అభిప్రాయపడ్డారు.

అనంతరం అధ్యాపకులతో ఎక్కువ సేపు సమావేశం కావడం, గిరిజనులతోను సమావేశమవడం కొనసాగింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం సహకరించవలసి అని మంత్రి కోరారు.

బెల్లంపల్లిలో 45 మంది అరెస్టు

అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకుల ఖండన

మంచిర్యాల, జూన్ 20 — తెలంగాణా ఆందోళన సందర్భంగా బెల్లంపల్లిలో ఈనెల 14 వ తేదీవరకు 45 మంది వ్యక్తులను అరెస్టుచేసినట్లు, విద్యార్థులు, ప్రజలు ఈనెల పన్నెండవతేదీనుండి సత్యాగ్రహం చేస్తున్నట్లు పోలీసులు 151 సెక్షన్ క్రింద సత్యాగ్రహులను అరెస్టు చేసినట్లు అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులు శ్రీ ఎం. అర్జున్‌రావు, ప్రజాసమితి నాయకులు శ్రీ జి. హనుమంతరావు, శ్రీ పి. కొమరయ్య, జాతీయ కార్మిక సంఘం నాయకుడు శ్రీ ఏ. రఘురాముడు చేసిన పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

పి.సి.సి సభ్యులు శ్రీయుతులు కె. వి. రమణయ్య, సంబాలి, ఎం. రాజమల్లు, ఆర్. టి. కొమరయ్య, రాజయ్య, వెనుకబడిన జాతుల జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. రాజయ్, విద్యార్థి నాయకుడు శ్రీ టి. నాగయ్యలను అరెస్టుచేసినట్లు కూడా వారు తెలియజేశారు.

శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్న వారిని పోలీసులు అనవసరంగా అరెస్టు చేస్తున్నారని, సత్యాగ్రహులపై బలప్రయోగం చేస్తున్నారని వారు తెలియచేశారు. పోలీసుల అక్రమ, రాజ్యాంగ విరుద్ధ చర్యను వారు ఖండించారు.

రాష్ట్రపతి పాలనను విడిచిపెట్టాలని, తెలంగాణా సమస్యను విశాలమైన కొంపలో పరిష్కరించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

కార్మిక సంఘాల తీర్మానం

అదిలాబాద్ జిల్లా కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ నెల 14 వ తేదీన మంచిర్యాలలో సమావేశమై ఎత్తేక తెలంగాణా ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానించారు.

శ్రీకాకుళంలో ప్రభుత్వ డాక్టరు అరెస్టు

అవినీతికి పాల్పడినట్టు ఆరోపణ

హైదరాబాద్, జూన్ 20 — శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంటు సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎస్. రాజేంద్ర నాయుడును అవినీతి ఆరోపణల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు జూన్ 16వ తేదీ రాత్రి అరెస్టుచేశారు. అవినీతి నిరోధక శాఖాధికారులు వలపన్ని ఆయనను పట్టుకున్నారు. అరెస్టుచేసి తరువాత జామీనుమీద విడిచిపెట్టారు.

వి. మురళీధరరెడ్డి

హైదరాబాద్, జూన్ 20 — కాకతీయ వైద్య కళాశాల విద్యార్థి యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. మురళీధరరెడ్డిని వరంగల్లు విద్యార్థి సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

ప్రపంచం బ్యాంకికి చెందిన బృందం ఆంధ్ర పర్యటన సందర్భంలో ఉయ్యూరు వచ్చినప్పుడు భూమి తనఖా బ్యాంకివారు ఆహ్వానించినప్పటి చిత్రం

కొత్తగూడెం వార్తలు

గనికార్మికుల భద్రతకు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" లేఖరి)

కొత్తగూడెం, జూన్ 20 — మొన్న సోషల్ వేల్ఫేర్ కౌన్సిల్ వర్కర్స్ ఇన్ మైన్స్‌వారు కార్మికులలో భద్రతా భావాన్ని పాదుకొల్పేందుకు వివిధ రకాల ప్రశ్నలకు సంబంధించిన పోటీని ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

గెలుపొందిన వారికి సింగరేణి కాలరీస్ పాలింగ్ కోర్డినేషన్ ఏజెంటు శ్రీ ఎం. కె. వి. సుబ్బయ్య బహుమతి ప్రదానం చేస్తూ, కార్మికులు తమ గనులలో భద్రతతో పనిచేసేందుకు వీలుగా కొన్ని రక్షణ వస్త్రాలను రూపొందించవలెనని, విశ్రాంతి రక్షణను గురించి అర్థం చిస్తూ వుండవలెనని కోరారు.

వరంగల్లులోని డిప్యూటీ డైరెక్టర్ వర్క్ మైన్స్ సేఫ్టీ శ్రీ ఎస్. బహుమతి ప్రదానోత్సవానికి అధ్యక్షత వహించారు.

కొత్తగూడెంలోని నేషనల్ కౌన్సిల్ వర్క్ సేఫ్టీ ఇన్ మైన్స్ ఫీల్డ్ ఆఫీసరు శ్రీ ఎస్. బెహరా ముఖ్య అతిథికి, తదితరులకు స్వాగతం పలికి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ గనులలో కౌన్సిల్ వారి కార్యకలాపాలను వివరించారు.

కవితా గోష్ఠి

కొత్తగూడెం, జూన్ 20 — కేంద్ర కార్మిక సంస్థకు చెందిన పంచేసు కాలనీవారి ఆధ్వర్యాన భద్రాచలం వాస్తవ్యులు శ్రీ శ్రీరంగం నీలారామయ్య కవితా గోష్ఠి ఐ.ఎన్.టి.యు.సి సంఘం కేంద్రంలో మొన్న జరిగినది. సింగరేణి కాలరీస్ పారసంబంధాల అధికారి శ్రీ కె. సుదర్శన్ అధ్యక్షత వహించారు.

కాలరీస్ చీఫ్ వర్సనల్ ఆఫీసరు శ్రీ ఎస్. లక్ష్మణరావు అభివృద్ధి చెందుతున్న సమాజంలో కవిత్వం స్థానాన్ని వివరించారు. మైన్స్‌వెల్ఫేర్ ఇన్‌స్పెక్టరు శ్రీ గోపాలకృష్ణారావు అహూతులకు స్వాగతంపలికారు. కవి శ్రీ నీలారామయ్యకు పద్మనాభంగారినిచ్చి, ఆదిల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టరు శ్రీ హరి వేణుగోపాలరావు వందన సమర్పణం చేశారు.

ఉద్యోగుల సమ్మె

కొత్తగూడెం, జూన్ 20 — ఇక్కడి కాలరీస్ కన్సూమర్స్ బోర్డ్ వేర్ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్‌కు చెందిన సుమారు 40 మంది ఉద్యోగులు తమ కరవు భత్యం, లాభాల బోనస్, ఇంక్రిమెంటు, పే స్కేలు, గ్రేడు కర్రదయం, అసాయిట్‌మెంటు ఆర్డరు మొదలయిన కోర్కెలను పరిష్కరించేందుకు గతనెల 28 వ తేదీ నుంచి విరవధిక సమ్మె చేస్తున్నారు.

కార్మిక సంక్షేమశాఖ, కాలరీ యూనియన్లు కూడా ఈ విషయంలో జోక్యం కలుగ చేసుకోవలెనని వారు కోరారు.

సొసైటికి చెందిన వివిధ శాఖలు మూతబడడంవల్ల వినియోగదారులు, కార్మికులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారు.

కిరోసిన్ కొరత

కొత్తగూడెం, జూన్ 20 — గతఇరవై రోజులుగా కిరసనాయిలు లేక స్థానిక వాడలు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారు. రహస్యంగా కొన్నిచోట్ల లీటర్ రూపాయకుకూడా అమ్మారు. కాలరీ ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వోద్యోగులు తమ ఎస్టేటు కాగానే డబ్బాలు, సీసాలు చేతబట్టుకొని బజార్లవెంట తిరగడం రహస్యంగా బోనేలోకులు వెళ్ళే వరికి అయిపోయినదని అనడం జరుగుతున్నాయి.

కొందరు ఎనిమిదిమైళ్ళ దూరంలో వున్న పాల్వంచ నుంచికూడా కిరోసిన్‌ను తెచ్చుకుంటున్నారు.

క్రీడా సంస్థ కార్యవర్గం

కొత్తగూడెం, జూన్ 20 — స్థానిక వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్, గేమ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఇటీవల ఈ కింది వారు ఎన్నికయారు:

శ్రీ వి. ఎస్. కర్వాండే ప్రెసిడెంట్, శ్రీ ఎం. కె. వి. సుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్. భాస్కరరావు వైస్ చైర్మన్, శ్రీ వై. భాస్కరరావు గౌరవ కార్యదర్శి, శ్రీ కె. సుదర్శన్ సంయుక్త కార్యదర్శి కోశాధికారి, శ్రీ వి. ఎస్. ఎస్. మూర్తి ఆనరరీ ఆడిటర్.

శ్రీయుతులు బి. బి. సింగ్, జి. బాలకృష్ణ, కె. దేవియర్, ఎం. సి డేవిస్, బి. కె. అనందరావ్, ఎస్. రాములు, ఎస్. పాండురంగరావు, బి. హైడెన్, సి. ఎస్. లక్ష్మణ్‌రావు, ఎస్. బర్నబాస్, శంకరసింగ్ కమిటీ సభ్యులు.

కార్మికుని ఆత్మహత్య

కొత్తగూడెం, జూన్ 20 — సింగరేణి కాలరీస్ వద్దు పావులో డ్రిల్లరుగా పని చేస్తూ రిటైరయిన గోపాల్ అనే కార్మికుడు కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ, అదారను భరించలేక 11వ తేదీన ఆకస్మికంగా కిరసనాయిలు పోసుకుని కాల్చుకున్నాడు.

చికిత్సకై కాలరీ మెయిన్ హాస్పిటల్‌లో ఆ వ్యక్తిని చేర్చగా అతనక్కడ మరణించాడు.

తనకు తానుగా ఆత్మహత్యకు పాల్పడినట్టు అతను మరణ వాంగ్మూలం ఇచ్చాడు.

పినపాకలో 37 గృహాలు దగ్ధం

కొత్తగూడెం, జూన్ 20 — బూర్గంపాడు మండలానికి చెందిన పినపాకలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి 37 హరిజన కుటుంబాలవారు తమ గృహాలను కోల్పోయారు.

సుమారు రు 20 వేల ఆస్తి నష్టమయినట్టు అధికారులు అంచనావేశారు.

ప్రభుత్వం వారు అగ్నిబాధితులకు కుటుంబానికి రు. 50 సహాయాన్ని అందచేశారు.

ప్రమాదానికి లోనయిన కుటుంబాల వారికి జొన్నలను కూడా సరఫరా చేశారు.

నదిలోపడి బాలుని మృతి

కొత్తగూడెం, జూన్ 20 — ఓడెలు అనే 15 ఏళ్ళ ప్రాయంగల విద్యార్థి 14 వ తేదీన ఇక్కడి ముర్రేరు నదికి స్నానానికై వెళ్ళగా ప్రమాదవశాత్తు నదిలో మునిగి మరణించాడు.

పాల్వంచ పోలీసువారు శవపంచాయితీ జరిపి మృతదేహాన్ని తలిదండ్రులకు అప్పగించారు.

కొఠారి కమిషన్ సిఫారసుల అమలు

ప్రభుత్వానికి టీచర్ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, జూన్ 20 — రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీతాలను పెంచినందుకు ఇక్కడి ఉపాధ్యాయ సంఘాలహర్షం వ్యక్తం చేశాయి.

కొఠారి కమిషన్ పే స్కేలును ఉపాధ్యాయులకు చెందనే అమలుజరపవలెనని కూడా ఆ సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ మాడ్డు దాల కృష్ణమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఉపాధ్యాయుల జీతాలను ప్రకటించకుండా ప్రభుత్వోద్యోగుల జీతాలను పెంచడం రెండు సంఘాలను విచారణకు చేసిన ప్రయత్నమేనని ఆరోపించారు.

కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన టీచర్ల స్కేళ్ళను యథాతథంగా చెంతనే ప్రకటించి లక్షమందికిపైగా ఉన్న రాష్ట్రోపాధ్యాయులకు న్యాయం చేకూర్చవలసినదిగా ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చిత్తూరులో నాటక కళాసమితి స్థాపన

చిత్తూరు, జూన్ 20 — ఇటీవల ఇక్కడ గిరిపేటలో కళాభిమానులు సమావేశమై "దుర్గకళాసమితి" అనే పేరుతో నాటక సమితిని స్థాపించారు.

సమితికి ఈ క్రిందివారితో కార్యవర్గం ఎన్నిక జరిగినది. అధ్యక్షులు: శ్రీ పి. ఎస్. రామయ్య, కార్యదర్శి: విద్వాన్ కె. రామకృష్ణ సంఘటనా కార్యదర్శి: విద్వాన్ ఎస్. మునిసుందరం కోశాధికారి: శ్రీ ఎస్. రంగనాథం.

సర్వశ్రీ పి.ఎస్. ఏకాంబరం, ఎస్. అయదేవరావు, వి. బాలసుబ్రహ్మణ్యం, ఎస్.వి. వి. రాజన్, వి. కృష్ణన్, బందె నారాయణ, వి. సుందర కేశవులు కార్యవర్గం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు.

రాజమండ్రి కళాకారుల ఔదార్యం

చీరాల ప్రాంతంలో వస్త్రాల పంపకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, జూన్ 20 — రాజమండ్రిలోని 34 నాటక సమాజాల ప్రతినిధి వర్గం "రాజా" వారు తుపాను, వరదలవల్ల హెచ్చుగా నష్టపడిన ప్రజల సహాయార్థమై వసూలు చేసిన డబ్బుతో కొన్ని కొత్త దుస్తులు, ప్రచార సమయంలో ప్రజలు ఉదారంగా ఇచ్చిన పాతవస్త్రాలను ఇక్కడకుతెచ్చి, చీరాల పరిసర గ్రామాలలో మొన్న పంచారు.

చీరాల, బాపట్ల, పేటపాలెం, వేమగంటాలు, ఈపూరుపాలెం, కారంచేడు, వర్ధగ్రామాలలో పాలవి కొత్తవి కలిపి మొత్తం నాలుగువేల మందికి వస్త్రాలను పంచారు.

కుటుంబానికి చీర, దోవతి తుండు అల్యూమినియం చెంబు, గాజు, డబ్బా గిన్నె వీరు ఇచ్చారు. ఇవికాక విడిగా దుప్పటి, చొక్కాలను కూడా ఇచ్చారు.

అర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంకి వారు ఇచ్చినవిరాళం రు. 1,116తో కొన్న కొత్తచీరలను కూడా ఈ పంపిణీలో కలిపారు.

తుపాను బాధితులకు ఆత్మకూరు స్టేట్ బ్యాంకి సిబ్బంది విరాళం

ఆత్మకూరు, జూన్ 20 — ఇటీవల కోస్తా ఆంధ్ర ప్రాంతంలో వచ్చిన తుపాను కారణంగా, ప్రజలు అనుభవిస్తున్న బాధలను తెలుసుకొని, స్థానిక స్టేట్ బ్యాంకి సిబ్బంది ప్రజల నుంచి స్థానిక అధికార్ల తరఫున రు. 3300 లను సేకరించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి సమర్పించారు.

ఈ సందర్భంగా సినిమా ప్రదర్శన ఏర్పాటుచేసి "విధి సమర్పణ"కు కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ జయకర్ ఏ డాన్సన్ అధ్యక్షతన వసూలు ఏర్పాటు చేశారు.

వరలో కర్నూలు ఫారెస్ట్ కన్సర్వేటరు శ్రీ పి. వి. కొండారెడ్డి, ఆత్మకూరులోని జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ డి ఏ చౌదరి, నంద్యాల స్టేట్ బ్యాంకి ఏజంటు శ్రీ పి. సుబ్బారావు ఆత్మకూరు పంచాయతి సర్పంచ్ శ్రీ ఎం. హుసేన్ సాహెబ్, శ్రీ శ్రీధర రామనాథ శర్మ తుపాను బాధితులకు సహాయ పడడంలో స్టేట్ బ్యాంకి సిబ్బంది కనపరచిన ఆసక్తికి అభినందించారు.

స్టేట్ బ్యాంకి ఏజంటు శ్రీ బి చలపతిరావు తుపాను బాధితులకు కలిగిన అవస్థలను వివరంగా తెలియజేశారు.

కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రజాక్ విరాళ సేకరణకు తోడ్పడిన అధికార, అనధికార్లకు తమ కృతజ్ఞతాభివందనాలను తెలియజేశారు.

అభిమానాలతో కూడిన విమర్శలు

మితిమీరిపోతున్నాయని కాకినాడ సాహిత్య సభలో శ్రీ "స్నా ర్తిశ్రీ" అభిభాషణ

కాకినాడ, జూన్ 20 — ఈనాడు గొప్ప కవి కావాలనుకుంటే వారికి కులం, వర్గం, మతం అంటే పరిపోతున్నది. భవిష్య సమాజం వుంటే మరీ గొప్ప కవిగా చలామణీ అవుతాడు. ఈనాడు తెలుగు దేశంలో కవులు లేరు, అంతా మహాకవులే. కాని, ఏ ఒక్కరిద్దరో మినా అందరు కవులు కావివారే కవి ఏస్తారు. ఇది భాషామతల్లికి పట్టిన దురతి, మనకు సరయిన విమర్శకులు లేరు. ఉన్నవారు చాల తక్కువ నేటి విమర్శనలు అభిమానాలతో కూడివున్నవిగానే కనబడుతున్నాయి. అని "శ్రీ స్నా ర్తిశ్రీ" ఇటీవల ఇక్కడ సాహితీ సమాజ్యవారు ఏర్పాటు చేసిన సభలో అభిభాషించారు.

దివ్యజ్ఞాన సమాజ మందిరంలో జరిగిన ఈ సభకు డాక్టర్ సి. వి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు సభను ప్రారంభిస్తూ సాహిత్యంలో వస్తున్న అశ్లీల రచనలను విశదంగా విమర్శించి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి కవులు అమూల్యమైన రచనలను వెలయించవలెనని వక్కాణించారు.

శ్రీ వాడ్రేవు వరంగల్ ప్రసంగిస్తూ హృదయాన్ని రంజింపచేసేది కవిత్వం అని ఏ ప్రక్రియలో అంటే రచన రసాత్మకంగా వుండవలెనని, నవ సమాజానికి దోహదం గావించేదిగా వుండవలెనని విజ్ఞప్తి చేసి, తాము రచించిన కవితను చదివారు.

కవి సమ్మేళనంలో సర్వశ్రీ కొకరాల కామేశ్వరరావు, చోడగిరి చంద్రరావు మారెళ్ళ కేశవరావు, చైతన్య, డి. సి రాజు, వై. వి. ఎస్, కృష్ణరాజు, జ్ఞానానందకవి ప్రభృతులు పాల్గొన్నారు.

క్రీడాభిరామం

ప్రపంచ వాలీబాల్ పోటీలు

సెప్టెంబరు 13 నుంచి తూర్పుజర్మనీలో ప్రారంభం

బెర్లిన్, జూన్ 20 — సెప్టెంబరు 13 నుంచి 20 వరకు తూర్పు జర్మనీలో జరిగే ప్రపంచ వాలీబాల్ పోటీలలో 12 దేశాలు పాల్గొనగలవని ఎడిఎన్ వార్తాసంస్థ వల్ల తెలుస్తున్నది.

ఆ పోటీలలో బ్రెజిల్, బల్గేరియా, క్యూబా, చెకోస్లావాకియా, తూర్పు జర్మనీ, జపాన్, దక్షిణకొరియా, పోలాండ్, రుమేనియా, ట్యునీషియా, రష్యా, పశ్చిమ జర్మనీ దేశాలు పాల్గొనగలవు.

రెండవసారి జరిగే ఈ పోటీలు ఒలింపిక్ క్రీడలు జరిగిన ఒక సంవత్సరం తరువాత నిర్వహిస్తారని తెలుస్తున్నది.

ఇంతవరకు ఈ పోటీలో కప్పు రష్యా హస్తగతమై వున్నది. నాలుగు సంవత్సరాలవాడు హాలాండులో జరిగిన పోటీలలో రష్యా ఆ కప్పును కైవసంచేసుకున్నది.

'వినతి పత్రాలకంటె రాయబారాలేమంచివి'

శిరువెళ్ళ సన్మాన సభలో శ్రీ పెండేకంటి అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జూన్ 20 — ప్రజల శేవలం వినతి పత్రాల ద్వారా తమ కనీసపు కోర్కెలను కోరడం కంటె కాలనవసర్యులు పార్టీ మెంటువారుల ద్వారా ప్రభుత్వంవద్దకు స్వయంగా రాయబారం వెళ్ళడమే శ్రేయస్కరం అని అఖిల భారత కాంగ్రెసు వర్తన కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య కర్నూలు జిల్లా శిరువెళ్ళలో రైతు సంఘం వెనుకబడిన జాతులసంఘం తరఫున సన్మానించిన సందర్భంలో అభిభాషించారు.

సంధ్యాల నుంచి కడపకు, నెల్లూరుకు రైలు మార్గాలు అత్యవసరమే. అయితే విమోచక వర్గాల ప్రజలందరు తీవ్రంగా విజ్ఞప్తులు వచ్చినప్పుడే కొంత కృషి జరగగలదు అని ఆయన అన్నారు.

శ్రీ పార్వతీశం స్వాగత వచనాన్ని సమర్పించారు. కానసనత్యులు శ్రీ జి. తిమ్మారెడ్డి, శ్రీ ఎస్. నాగన్న తదితరులు మాట్లాడారు.

శ్రీ కె. కొండయ్య, వందన సమర్పణం చేశారు.

కొత్తగూడెం సమితిలో తుపానువల్ల నష్టం

25 లక్షలు వున్నదని కొత్తగా సమాచారం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జూన్ 20 — గతనెలలో సంభవించిన తుపాను కొత్తగూడెం సమితి ప్రాంతంలో కూడా అపారమయిన నష్టాన్ని కలిగించిన వార్తలు ఇవ్వడివ్వడే అందుతున్నాయి.

తుపాను తీవ్రత్వం వలన కొత్తగూడెం సమితికి చెందిన నూకలంపాడు, జ్వారం, గార్లఒడ్డు చెరువులకు చాలా గండ్లు పడినాయి. తూతకలింగన్న పేట, ఏనుకూరుకు చెందిన పెద్ద చెరువులకు ప్రజలే విన్నగండ్లు పెట్టడంవలన చెరువుకట్టలు తెగకలిగినాయి. కాని, చెరువు కట్టలు నీటి అలల తాకిడికి లోనయి పూర్తిగా దెబ్బతిన్నాయి.

చెరువులలోకు గల రివిట్ మెంటు పూర్తిగా ధ్వంసమైనది. ఏ కొద్దిపాటివర్షం పడినా ఈ చెరువులు తెగకమానవు.

రేపల్లవాడ, ఏనుకూరు చెరువులై నిర్మించిన వరద కాల్వలు పూర్తిగా ధ్వంసమైనాయి, అందువలన ఈ చెరువులకు నీరు ఇకముందు వచ్చే అవకాశం లేదు.

అరికాయలపాడు, శ్రీరామగిరి హరిజన వాడలలోని 60 గృహాలు వరదల పాలయాయి.

జనుపట్టం అపారంగా జరిగినది. రేపల్లెవాడకు చెందిన ఏడువందల గొర్రెలు పది పశువులు. తూతకలింగన్న పేటకు చెందిన అయిదువందల గొర్రెలు, 15 పశువులు వరదలలో చిక్కుకుని మరణించాయి.

జ్వారానికి చెందిన ఏడు వందల గొర్రెలు, 40 పశువులు, అరికాయలపాడుకు చెందిన మూడు వందల గొర్రెలు, 20 పశువులు, భావన్నపాలానికి చెందిన రెండు వందలగొర్రెలు, పది పశువులు కూడా వరదల పాలయాయి.

మణుగూరు నగరుకు చెందిన వెయ్యి గొర్రెలు, మేకలు— దాదాపు లక్ష రూపాయలు విలువగలవి. మేకలు పైరా ప్రాంతానికి వెళ్ళి వరదలలో కొట్టుకుపోయాయి

గ్రామాలకు వేసిన ఆప్రోచ్ రోడ్లుకూడా విడువయోగాలయాయి.

మొత్తం కొత్తగూడెం సమితిలో జరిగిన నష్టం 25 లక్షల రూపాయల వరకు వుంటుందని అధికారుల అంచనా.

వరదలకు లోనయిన ప్రాంతాలన్నింటిని కొత్తగూడెం సమితి అధ్యక్షులు శ్రీ చేకూరి కాశయ్య సందర్శించారు.

లండన్ గ్రాస్ కోర్ట్ టెన్నిస్ పోటీలు

లండన్ జూన్ 20 — నిన్న ఇక్కడ క్వీన్స్ క్లబ్‌లో జరిగిన గ్రాస్‌కోర్టు టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ముగురు ఆస్ట్రేలియా క్రీడాకారులతోకలసి దివిస్‌రాల్‌స్టన్ సెమిఫైనల్స్‌లోకి వచ్చారు.

రాల్‌స్టన్ అమెరికన్ క్రీడాకారుడు, అతని వయస్సు 28 సంవత్సరాలు.

రాల్‌స్టన్ 6.4, 9.7 స్కోర్లతో పోటీ అమెరికన్ క్రీడాకారుడు రాన్‌హోంబర్గ్‌ను జయించాడు.

పి. బి. ఎస్. కళాశాల, నిడుబ్రోలు

పునః ప్రారంభము — 25-6-1969

ఈ క్రిందివారిలో విద్య గరువబడును.

i. ప్రీ యూనివర్శిటీ: ఆర్ట్సు & సైన్సు ii. రెండు సంవత్సరముల ఇంటర్‌మీడియట్: ఆర్ట్సు & సైన్సు iii. బి ఏ: బి ఎస్‌సి: బి.కాం.

ప్రాస్పెక్టసుతో దరఖాస్తు పారము రూ. 2/—లు చెల్లించి కాలేజీ ఆఫీసు నుండి పొందవచ్చును. పై తరగతులకు దరఖాస్తులు ది. 5—7—1969 వరకు మాత్రమే ప్రిన్సిపాల్‌గారిచే స్వీకరింపబడును.

— హాస్టలు వసతి కలదు —

సెక్రటరీ అండ్ కరస్పాండెంటు.

నందిగామ ఆర్ట్సు అండ్ సైన్సు కాలేజి

నందిగామ (కృష్ణా జిల్లా)

ది 25-6-1969 తేదీ నుండి పై తరగతులు తిరిగి తెరవబడును

(i) బి ఎ, బి. కాం మొదటి సంవత్సరం. (ii) పి యు. సి. (iii) ఇంటర్‌మీడియట్ కోర్సులకు ప్రవేశము ప్రారంభింపబడును.

అప్లికేషను. ప్రాస్పెక్టసు మూడు రూపాయలు చెల్లించి, కాలేజీ ఆఫీసు నుండి పొందగలరు. పోస్టుద్వారా పొందగోరువారు రు 3—50 మనియార్డరుచేయవలెను.

(ఆంధ్రా యూనివర్శిటీ అఫిలియేషను కోరబడినది)

నందిగామ
20—6—1969

డాక్టర్ జమంతి కామేశ్వయ్య,
సెక్రటరీ.

స్థాపితం: 1950 ఫోను: 3875

విజయ ట్యుటోరియల్ కాలేజి

ప్రకాశంరోడ్డు, విజయవాడ—2

పునఃప్రారంభము : 9-6-1969

19 సం॥ నుండి విద్యార్థి లోకమునకు ఎనలేని సేవచేయుచున్న ఏకైక సంస్థ

P.U.C. METRIC S.S.L.C. X CLASS

లేబరేటరీ — హాస్టలు కలవు

ఉత్తమ శిక్షణ — అత్యుత్తమ ఫలితములు

బ్రాంచి: బైరతాబాదు, హైదరాబాదు—4.

ఎల్. చిరంజీవిరావు ఎం.ఎ. బి.ఇడి. ప్రిన్సిపాల్.

ఊటుకూరి రామయ్యశ్రేష్టి & యార్లగడ్డ రంగనాయకులునాయుడు కాలేజి

చీరాల

కళాశాల పునఃప్రారంభం: 25-6-69 బుధవారం

అన్ని ముఖ్యమైన గ్రూపులలో, మరియు బి. యస్‌సి లో జియాలజీ కాంబినేషనుతో (1) రెండు సంవత్సరముల ఇంటర్మీడియట్ కోర్సు. (2) పి. యు సి., (3) బి.ఎ, బి.కాం, మరియు బి. యస్‌సి.

అప్లికేషను పారములు మరియు ప్రాస్పెక్టసు కొరకు రు. 3/- మని ఆర్డరుద్వారా చెల్లించుతూ 9"×4" పైజారు 35 పై. పోస్టేజి స్టాంపులు అంటించిన వ్యంతి చిరునామా కల్గిన కవరు పంపి ప్రిన్సిపాల్ ఆఫీసునుండి పొందవచ్చును.

విద్యార్థులకు మంచి బోధనావద్ధతులు కలవు. వీటు వరిమితము వెంటనే దరఖాస్తు చేయండి.

చీరాల.
15.6.69

(సం) పి. జగదీశ్వరరావు,
ప్రిన్సిపాల్.



మహికో హైబ్రిడ్ సజ్జ అద్భుతమైన విత్తనం సామాన్య రకాలకు పోల్చితే దాని దిగుబడి ఆరు రెట్లు అధికం.

అది మీకు ఎక్కువ పశు గ్రాసమును కూడ సమకూరుస్తుంది. అది అతి త్వరలో పరిపక్వమౌతుంది. వీటన్నిటినిబట్టి చూస్తే మీ పొలము నుండి మీకు అధిక లాభాలు సమకూరుతవని అర్థం.

మా విత్తనముల ప్రత్యేక సుగుణములు:

★ దరలు పరసం
★ సకాలంలో ఉత్పాదించబడును.
★ విత్తనములు ఉత్పాదనా నిపుణుల సలహా ప్రకారం ఉత్పత్తి చేయబడినవి.
★ విత్తనములన్నియు సర్టిఫై చేయబడినవి.
★ విత్తనములు కీటక నిరోధ సంతులలో సప్లయి చెయబడును.

వీటి తుల్యమైన మంచివే మహికో హైబ్రిడ్ విత్తనములు జొన్న, మొక్క జొన్న, మరియు కాయగూరలలో కూ